Volume V - Issue VII
July 2022

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## నైపుణ్యాలకు మెరుగు

సంపాదకీయం

# రీస్కిల్లింగ్

శ్రీకాంత్ అప్పుడే ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఎలాగోలా ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగ వేటలో పడ్డ తనకు ఓ కంపెనీ ఇంటర్వ్యూకు పిలిచింది. ఆ కంపెనీలో ఉద్యోగం సాధిస్తే లైఫ్ సెటిల్ అయిపోతుందన్న ఆలోచన శ్రీకాంతును స్థిమితంగా ఉండనివ్వడం లేదు. ఎలాగైనా అక్కడ జాబ్ సంపాదించాలని అనుకున్నాడు. కానీ విపరీతమైన పోటీ ఉంటుందన్న ఆలోచన అతని పట్టుదలను ఒకవైపు నీరుగారుస్తోంది. సబ్జెక్ట్, స్కిల్స్‌లో తన కంటే చాలా మంది ముందు ఉండవచ్చు. ఒక వైపు ఆశ మరోవైపు నిరాశ అతనితో దోబూచులాడుతున్నాయి.

ఉద్యోగం సాధించడం, దాన్ని కాపాడుకోవడం రెండూ ఇప్పుడు సవాలుగా మారాయి. ఆధునిక సాంకేతికతతో సాధించిన అభివృద్ధి ఈ సమస్యను మరింత జటిలం చేస్తోంది. అలాంటి సమస్యతో ఇబ్బందులు పడకుండా సాగిపోవాలంటే నైపుణ్యాలపై ఈ దృష్టి సారించడం తప్పనిసరి. సాంకేతికత పెరగడం వల్ల 2025 నాటికి మొత్తం ఉద్యోగులలో 50% మందికి రీస్కిల్లింగ్ అవసరమవుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యొక్క 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్' రిపోర్ట్ చెబుతుంది.

ప్రస్తుతం పనిలో చోటు చేసుకుంటున్న మార్పుల దృష్ట్యా చదువుతున్నప్పుడే ఏ రంగంలో అడుగు పెట్టదలిచాలమో, ఆ రంగానికి సంబంధించినవే కాకుండా వివిధ స్కిల్స్ వృద్ధిచేసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. పరిస్థితులకు తగ్గటుగా నైపుణ్యాలు, జ్ఞానాన్ని మెరుగుపరచుకుంటే ఏ రంగంలోనైనా నిలబడవచ్చు. లేకపోతే వెనుకబడిపోతాం. ఈ పోటీ ప్రపంచం మరింత సంక్లిష్టంగా, సవాలుగా మారేకొద్దీ ఈ ధోరణి ఎక్కువవుతుంది.

క్రైస్తవులంగా, దానియేలు వలె మనం కూడా పనిలో రాణిస్తూ పురోగమించాలి. దానికి నిరంతరం నేర్చుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే, 1. ప్రపంచం ఎంతో పోటీగా మారుతున్న కొద్దీ, వివిధ రంగాలలో సమర్థవంతంగా సేవచేసే సామర్థ్యం కలిగివుండడం 2. ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోతుండగా, సమర్థవంతమైన సాంకేతిక నాయకులుగా ఉండేందుకు అవసరమైన జ్ఞానాన్ని, సామర్థ్యాలను కలిగివుండడం 3. ప్రపంచం మరింత బహుళత్వంగా తయారవుతున్న కొద్దీ, వివిధ రంగాలలో సేవచేయడం, వివిధ నేపథ్యాల నుండి వచ్చిన ప్రజలతో సమర్థవంతంగా ఎలా సంభాషించాలో తెలుసుకోవడం ఎంతో ప్రాముఖ్యం. ఒకసారి ఉద్యోగంలో సుస్థిర స్థానం సంపాదించుకొంటే లైఫ్ సెటిల్ అయిపోయింది అనుకుంటే పొరపాటే! నైపుణ్యాలు పెంచుకోకుండా కెరీర్‌లో ముందుకు సాగడం కష్టం. ఆటోమేషన్ అండ్ డిజిటల్ యుగంలో నిలదొక్కుకోవాలంటే నైపుణ్యాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడూ అప్‌డేట్ అవ్వాలి.

ప్రస్తుతం కంపెనీలు పని నైపుణ్యాలనే కాదు జీవన నైపుణ్యాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఎందుకుంటే, జీవన నైపుణ్యాల కలిగి ఉన్న అభ్యర్థులు పని నైపుణ్యాలను నేర్చుకోవడం సులభమన్నది హెచ్‌ఆర్ నిపుణుల అంచనా. అందుకే ఇప్పుడు అభ్యర్థుల వ్యవహార శైలి, అలవాట్లు, వైఖరి, బాధ్యత మొదలైన విషయాలు చాలా ముఖ్యమైనవిగా మారిపోయాయి. అవి మనం పని చేసే స్థలాలలోనే కాకుండా, యుఇయస్‌ఐ పరిచర్య, సంఘం, కుటుంబం, పని చేసే ఆర్గనైజేషన్‌లో కూడా మరింత సమర్థవంతంగా పని చేయుటకు తోడ్పడతాయి. అంతేకాకుండా, మనం మరింత దృఢ సంకల్పంతో, క్రమశిక్షణతో పనిచేయడానికి, సంపూర్ణతను సాధించడానికి దోహదపడతాయి. అలా చేయాలంటే, మన జీవితాల్లో ఏయే రంగాలను మెరుగుపర్చుకోవచ్చో మొదట గుర్తించి ఆ రంగాలను మెరుగుపరచుకోవడానికి అందుబాటులో ఉన్న వనరులను గుర్తించాలి. దానితో పాటు మనకు ప్రత్యేకమైన నైపుణ్యాలు లేదా పరిజ్ఞానం ఉన్న రంగాలను గుర్తించాలి. చివరగా, మనలను మనం అప్‌డేట్ చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలి.

జనరల్ ఎలక్ట్రిక్ సిఈఓ జాక్ వెల్స్, పోటీతత్వంపై రాసిన పుస్తకం "కంట్రోల్ యువర్ డెస్టినీ ఆర్ సమ్‌వన్ ఎల్స్ విల్" లో విద్య, శిక్షణ అనేవి భవిష్యత్తు విజయానికి కీలకమని పేర్కొన్నాడు. "కంపెనీలు జీవితకాల ఉపాధిని వాగ్దానం చేయలేవు, కానీ నైపుణ్యాలను విద్య, శిక్షణ ద్వారా మెరుగుపరచుకోవడం వల్ల జీవితకాల ఉపాధికి హామీ ఇవ్వగలవు" అని తెలియజేశాడు. కాబట్టి, మార్పులకు అనుగుణంగా మన నైపుణ్యాలను, జ్ఞానాన్ని వృద్ధి చేసుకొని పురోగతి సాధిద్దాం. దేవుడు అట్టి కృపను అనుగ్రహించును గాక!

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

విద్యార్థి వెలుగు
UESI తెలంగాణ
Volume V - Issue VII, July 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

DREAMS & SKILLS 4
నైపుణ్యాలను వెలికి తీయాలి! 10
అలెగ్జాండర్ డఫ్ 14
వెలికి తీసి... మెరుగులు దిద్ది 18
హద్దులు లేని సువార్త 19
SKILL UP-GRADATION 28

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt. Dept. Secretary: Mr.T.Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

**UESI-TS Account Details**

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

**VV & LITERATURE Account Details**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
Note:This account is only for VV & Literature purchases

Theme for
Aug'22 - Saraina Samayam

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

**QUOTE**

Nobody ever mastered any skill except through intensive persistent and intelligent practice.

- Norman Vincent Peale

**Hayathnagar EGF**
**Father's Day Celebrations**



## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-
**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-
**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



# Dreams & Skills

- Gaddam Sudhir Kumar

"Survival of the fittest" has become the motto of the world today. To achieve dreams, people put a lot of effort into practising and improving their skills. Advancement in technology has created enough room for them to excel. But in this competitive world, a few are left behind as they stopped learning, echoing the words of great scientist Mr. Albert Einstein who said, **"Once you stop learning, you start dying".**

Right from childhood, Joseph believed that God had destined him for greatness. In dreams, God assured him that he would rise to a position of leadership over his parents and brothers (Gen 37:5-11). From Joseph's point of view, these dreams were evidence of divine blessings, not his ambition. He



> The future belongs to those who believe in the beauty of their dreams
>
> - Eleanor Roosevelt
>
> (The first lady of the United States from 1933-1945)

waited patiently for 17 years, and when his time came, he was ready to save the world.

During his long imprisonment, Joseph never complained or grumbled against the Lord but walked with the Lord, and the Lord was with Joseph and made him successful. Pharaoh recognized this important factor when Joseph interpreted the dream and proposed a plan to save the world. Pharaoh testified that no one was so discerning and wise as Joseph (Gen 41:39).

Wise and Discerning denote a high level of mental receptivity, a wide range of practical skills, administrative skills, and matters related to legal justice. Joseph would also commit himself to learning new skills essential for food storage and distribution like communication, negotiation, transportation, safe storage, record keeping, payroll, handling transactions, paying a fifth of the produce to Pharaoh, and many more. The secret of Joseph's success lay in the effective integration of his divine gifts received from the Lord and his acquired competence.

Joseph never wasted a minute but travelled throughout Egypt, communicating and persuading people to adhere to the plan. He worked hard to build storehouses in all cities, collected the food grains in huge quantities, and proved himself a strategic planner with a definite vision as he and the nation were ready for the next phase of 7 years. He saved the nation and the world and firmly believed that God had sent him ahead to preserve a remnant on earth and save lives by great deliverance (Gen 45:7).



**Five golden principles can be drawn from the exciting life of Joseph.**

**Firstly,** make yourself as familiar as possible with the job entitled to you, which may include your job description, focus areas, communication skills, interpersonal skills, team building, and technical skills for that particular job.

**Secondly,** do not use your position for self-seeking or to gain respect but

use it for the practical good of others and for the glory of God. Never forget that God has placed you in that position to fulfil his purposes throughout your life.

**Thirdly,** keep learning to the very end. We need to acquire knowledge and competence. Remember that the world is ever-changing in terms of technology.

**Fourthly,** be fair in dealing with people and issues and thrive for justice. Depend on God and seek his intervention in challenging situations and let your subordinates and bosses recognize that God is with you and that you are wise and discerning.

**Lastly,** do not neglect your family and the joys associated with family bonding. Joseph had two boys born before the years of famine, and he named the elder one Manasseh because God made him forget all his trouble, and the younger one, he named Ephraim because God has made him fruitful in the land of his suffering (Genesis 41:50-52).

The bottom line is either you must modify your dreams or magnify your skills. May God help us believe in our dreams and magnify our skills to become valuable assets in contributing to the nation's progress and kingdom expansion.

---

**Gaddam Sudhir Kumar, Secretary, OPEC & BDC, UESI**

\+ + + + + + + +

## జూన్ '22 పజిల్ - ఎఫెసీయులకు (1 - 6 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. అపరాధములకు క్షమాపణ
4. సంచకరువు
5. పరదేశులును
7. లోకమందు
11. అతిశయపడుటకు
12. సత్యవాక్యము
14. జ్ఞాపకముచేసికొనుడి
15. క్రీస్తుయేసునందు
17. పరిశుద్ధమైన
18. విశ్వాసము

**నిలువు**

1. అధైర్యపడవద్దని
2. పరిచారకుడనైతిని
3. దేవుని
6. దేవదర్శనము
8. కరుణాసంపన్నుడైయుండి
9. సత్క్రియలు
10. విధిరూపకమైన ఆజ్ఞలు గల
12. క్రీస్తు ఐశ్వర్యమును
13. కృపచేత
16. సువార్త
17. సమాన

**విజేతలు:** 1. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి 2. మహేశ్వరి, స్టడీ సెంటర్

# REPORT OF CMTC & MODULES - 2022

**UESI –TS CMTC & MODULES - 2022** were held from May 20th, 2022 to May 29th, 2022 at our new and beautiful meeting hall at the UESI study center, Jangampet. A total of 25 delegates, including 15 students and 7 graduates, attended from various districts of Telangana. God spoke through each session and challenged them to be committed servant leaders for God for this nation. Most of the delegates decided not to fall into temptation and to be a witness, start a Bible study, work to win souls and strengthen the ministry in their places.

God used the devotion speakers, Bro. Ranganath and Bro. John Paul, powerfully. Through the doctrines, delegates could learn the ten doctrines of UESI in detail. The doctrinal speakers, Bro. Prem Kumar, S.S., UESI-AP Bro. Ravi Kumar, Staff taught the doctrines and clarified all the doubts of the delegates. Sis. Ratna Grace took PBS and Sis. Aruna Ravi, Staff took GBS very creatively. Personal Evangelism, Mind & Media, Finding Spiritual Gifts, Event Management, The Importance of Reading Books Practical talks were very practical and relevant to the present context.

Bro. Apparao, Staff took the handbook of UESI. Delegates learned about our historical ministry and organisational setup in detail. The exciting moments included a quiet day, a talent show, a candlelight dinner, and washing the delegates' feet. Apparao Staff, the Camp Director, organised the whole camp well. The coordinators Bro. Rajesh, Bro. Mani Kumar, and Bro. Praveen (DFD members) worked hard in the camp.

Praise God for His provision, presence, and protection. The camp ended with a surplus. We are very grateful to the executive committee and state secretary for their support and encouragement and those who helped in the arrangements for the successful completion of CMTC. Hope that the Lord will use all the delegates of CMTC in their respective places for His glory and for the edification of fellowship. It is our prayer that the delegates implement their decisions made in the presence of God in CMTC and Modules for the growth of Telangana ministry.

Module-1 on Expository Preaching was conducted with 20 delegates with resource person Bro. Rajinikanth, and Module-2 on Creative Bible Study was conducted with 20 delegates with resource person Sis. Manjula Lazarus. Delegates learned and practised in the study centre. Both the sessions were organised in a more practical way. Pray that the delegates who learned in both modules will implement them in their respective places.

**- Bro. M. Satya Swaroop Roy**

Secretary, DFD, UESI-TS

# From the Secretary's Desk

**THIRD EXECUTIVE COMMITTEE MEETING OF 2021-2022 ACADEMIC YEAR**

(Held on 25th & 26th June, 2022)

## SSC MATTERS

To improve the MPCs and student initiative, EC recommended TSEGF to request all the graduates to be available for student ministry.

## TSEGF MATTERS

Orientation on creative Bible studies shall be conducted at the Divisional/ District level to equip all the graduates.

## FIELD MATTERS

1. As number of EBS cells across the state was very less, EC recommended to focus more on EBS cells.
2. EC recommended to all the local EUs to follow RADICAL SERIES for EBS and BBS.
3. EC recommended to translate RADICAL SERIES books to Telugu by Literature Department.
4. EC recommended to concentrate on student leaders to prepare their successors as visionary students before leaving their campuses.
5. EC observed that PERSONAL EVANGELISM is at low ebb in the state. Hence decided to keep Personal Evangelism as one more focus area.

## STAFF MATTERS

1. Mrs. & Mr. Ravi as staff couple based at Dilsukhnagar, CT region term is renewed from 01.06.2022.
2. Mrs. & Mr. Mohan as staff couple based at Karimnagar, NT region term is renewed from 01.06.2022.
3. Mr. Raghupathi, staff on probation, based at Adilabad, NT region declared the probation from 01.07.2022.
4. Mr. Prabhakar, Staff base is shifted from Kodad, ST region to Ranga Reddy District, CT region from 01.07.2022.

## UESI TS - ANNUAL PLAN 2022-23

### 1. STATE PRAYER DAY

Theme : Joel 2:12,13

Date : 25.07.22 (Monday - Bonalu - Holiday)
Venue : EHOW, Secunderabad
Speaker : Bro. BM Joseph, Markapur

**2. UESI TS FORMATION DAY - 11th July 2015**

Local level gatherings for Worship and Prayer

**3. LEADERSHIP INDUCTION PROGRAM (for Office bearers) & SENIOR ADVISOR'S MEET**

Dates : August First Week (same dates)

**4. TREASURER'S CONFERENCE**

Dates : In the month of September (for EU/EGF Treasurers)

**5. SPICON - 2022 (In Dasara Holidays)**

Theme : II Tim 4:2 (ప్రకటించుము ... ప్రయాసపడుము ... ఫలమొందుము)

**Objectives of the SPICON - 2022**

1. To equip in the Word of God
2. To grow in the fellowship
3. To become worthy of God
4. To be true disciples of Lord Jesus Christ.
5. To involve enthusiastically in the ministry

EC decided to have one common plenary for all regions i.e., PREACH - BUILD (బోధించు – నిర్మించు).

**Purpose of the plenary**

1.Preaching the Gospel (more concentration on Personal Evangelism) to the students.
2.Building Spiritual lives of the students who accepted Him and making them true followers of Jesus Christ.

Regions can plan other plenary/plenaries according to their need.


**6. SSC CONFERENCE**

Dates : In the month of February 2023 (for Students)

**7. CMTC - 21st to 31st May 2023**

**8. SMTC - May 2023**

Respectfully Submitted by
**E. J. Moses**
Executive Secretary
UESI -TS



# నైపుణ్యాలను

## వెలికి తీయాలి!

– రాణి జగదీష్

**యా**కోబు గర్భమున పుట్టిన వారందరు డెబ్బది మంది. ఐగుప్తులో వారికి పుట్టిన వారు 430 సం॥రాలు బానిసత్వం అనుభవించిన తరువాత 6 లక్షల మందితో మోషే నాయకత్వంలో కానాను దేశానికి ప్రయాణించారు. అరణ్యంలో ఎన్నో శోధనలు, ఇబ్బందులు, ఆకలి, దాహం, సణుగులు ఒకవైపు. దేవుని పోషణ మన్నా, బండ నుండి నీరు, చెప్పులు తెగిపోలేదు,వస్త్రములు చినిగిపోలేదు మరొవైపు. పగలు మేఘ స్తంభం, రాత్రి అగ్ని స్తంభమై నడిపిస్తున్న బాహుబలం కలిగిన దేవునితో ప్రయాణంలో జరిగిన అద్భుతమైన దేవుని కోరిక "నేను వారితో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలంను నిర్మింపవలెను, నేను నీకు కనపరచు విధముగా మందిరం యొక్క రూపంను దాని ఉపకరణములన్నిటిని రూపమును నిర్మింపవలెను" (నిర్గమ 25:8).

"మోషే మేఘములో ప్రవేశించి సీనాయి కొండ మీదికి దేవుని దగ్గరకు వెళ్ళాడు" (నిర్గమ 24:18). నిర్గమ 24 నుండి 39 వరకు దేవుని ప్రణాళిక ఆయన మందిర కార్యాచరణ కోసం దేవుడు చేసిన పనిని మనకోసం ఎంతో చక్కగా వ్రాయించాడు.

**ఆ ఇద్దరు**

6 లక్షల మందిలో దేవుని పరిశుద్ధ స్థలంను నిర్మించడానికి ఇద్దరు వ్యక్తులను దేవుడు ఏర్పాటు చేసుకోవడం వారిలో ఒకరు యూద గోత్రములో హూరు మనుమడును, ఊరు కుమారుడునైన బెసలేలును నిర్గమ (31:2) మరియు దాను గోత్రములోని అహీసామాకు కుమారుడైన అహోలీయాబును దేవుడే పిలిచాడు. బెసలేలు అను మాటకు 'దేవుని నీడలో' అని అర్థం (నిర్గమ 31 3-5). ఇతనిని విచితమైన పనులు చేయుటకును, బంగారు, వెండి, ఇత్తడి పని, రత్నములు సానబెట్టు పని, కఱ్ఱ, చెక్క పని జ్ఞాన విద్య వివేకములును సమస్త విధములైన పనులు నేర్పు కలుగునట్లు దేవుడే అతనిని ఆత్మపూర్ణునిగా చేసియున్నాడు. బెసలేలును మాత్రమే దేవుడు పాత నిబంధనలో మొట్ట మొదటి సారిగా ఆత్మపూర్ణునిగా చేసాడని రాయబడింది. బెసలేలు తాత హూరు అమాలేకీయులు ఇశ్రాయేలీయులతో యుద్ధం చేసే సమయంలో మోషే చేతులు బరువెక్కగా అహరోను,



హూరులు ఒకడు ఈ ప్రక్కను ఒకడు ఆ ప్రక్కను ఉండి మోషేను బలపరచడం, తద్వారా కలిగిన విజయం, హూరు ప్రార్థన జీవితం యొక్క ప్రభావం బెసలేలు మీద ఖచ్చితంగా ఉన్నది (నిర్గమ 17:8). కీర్తన 111:10లో "యెహోవా యందలి భయము జ్ఞానమునకు మూలం, ఆయన శాసనములు అనుసరించు వారందరు మంచి వివేకం గలవారు." బెసలేలు పితరుల జీవితంలోని విశ్వాసమును, భయభక్తులను పొందుకున్న వ్యక్తిగా దేవుని పనిచేసే గొప్ప భాగ్యాన్ని పొందాడు.

బెసలేలుకు తోడుగా దేవుడు అహోలీయాబును పిలిచాడు. అహోలీయాబు అను మాటకు 'నా తండ్రి యొక్క గుడారము" అని అర్థము. (నిర్గమ 38:23) ఇతడు చెక్కువాడును. విచిత్రమైన పని కల్పించువాడును, నీల దూమ్ర రక్త వర్ణంలతోను సన్ననారతోను, బూటా పని చేయువాడు (ఎంబ్రాయిడరి), తన పేరులో ఉన్నట్లుగా దేవుని మందిరాన్ని నిర్మించే పనిలో పాలిభాగస్తుడయ్యాడు.

**స్పందన**

దేవుని మందిర పని చేయడానికి మోషే ఇశ్రాయేలీయులకు చెప్పినప్పుడు ఎవని హృదయం వాని రేపెనో, ఎవని మనస్సు వాని ప్రేరెపించెనో, వారందరు మనఃపూర్వకంగా, స్వచ్ఛందమైన కానుకలుగా ముక్కరలు, పోగులు, ఉంగరములు, తావళములు, సమస్త బంగారు వస్తువులు, నీల ధూమ్ర రక్త వర్ణములు, సన్నవార మేక వెండ్రుకలు, ఎఱ్ఱ రంగు వేసిన పోట్టేళ్ల తోలు, సముద్ర వత్సల తోళ్లు, తుమ్మ కఱ్ఱ, రత్నములు, లేత పచ్చలు, సుగంధ ద్రవ్యములును, దీపమునకు అభిషేక తైలమునకును, పరిమళ ధూపమునకును తైలము, ప్రతిష్టిత వస్త్రములు అన్నింటిని అవసరానికి మించి ఇచ్చారు (నిర్గమ 35:15–29).

వివేక హృదయము గల స్త్రీలందరు తమ చేతులతో వడికి తాము వడికిన నీల ధూమ్ర రక్త వర్ణములుగల నూలును సన్ననార నూలును తెచ్చిరి (నిర్గమ 35:25).

**శక్తికి మించిన పని**

బెసలేలు, అహోలీయాబుతో కలిసి దేవుని మందిర తయారీలో వీరితో పాటు వివేక హృదయులు అందరు, ప్రజ్ఞగల ప్రతివాడు మరియు జ్ఞాన హృదయం గలవారై దేవునిచే ప్రేరేపింపబడిన వారందరి బృందంతో పని ప్రారంభమైంది. బెసలేలు దేవుని ఆత్మపూర్ణుడైన నాయకునిగా తన తోటి వారందరితో కలిసి పనిచేయడం, చివరి వరకు బెసలేలు, అహోలీయాబు కలిసి ఉండడం చూస్తాము. బెసలేలు, అహోలీయాయి దేవుని జ్ఞానంతో పనిచేస్తూ ఇతరులకు నేర్పునట్లు వారికి బుద్ధి పుట్టించెను (నిర్గమ 35:24). పని నేర్పడం, చేయించడం.. చేయడం చూస్తాం.


గుడార నిర్మాణం అంటే మాటలు కాదు, నిర్విరామ కృషి అవసరం. ఈ పనికి కావలసిన శక్తి వీరికి ఎలాగు వచ్చిందంటే, దేవుని శక్తిని అనుభవించే ప్రజలే శక్తికి మించిన పని చేయగలరని గ్రహించాలి.

దేవుని ఆత్మ ద్వారానే ఎన్నో గొప్ప సాంకేతిక విషయాలు దేవుని బిడ్డలకు బయలు పరుచబడతాయి. జ్ఞాన వివేకములు దేవుని ఆత్మ వశంలో ఉన్నాయి. ఏ సాంకేతికత లేని రోజుల్లో ఎంతో విచిత్రమైన నేర్పుగల పనితనంతో కలిసి వారు చేసిన అద్భుతమైన పని.

1. మందిర గుడారము దారిని ఉపకరణములు (కొలుకులు, పలకలు, కమ్ములను, స్తంభముల

దిమ్మలు) ఎరుపు రంగు వేసిన పోటేళ్ల తోళ్లపై కప్పును, సముద్రవత్సల తోళ్లపై కప్పును, కప్పుతెర).

2. సాక్ష్యపు మందసము (మోత కఱ్ఱలు)




కరుణాపీఠము.

3. బల్ల దాని ఉపకరణములు, సముఖపు రొట్టెలు
4. దీప వృక్షము (ప్రదీపములు, తైలము)
5. బంగారు వేదిక (అభిషేక తైలము, పరిమళ ధూపద్రవ్యములు)
6. ఇత్తడి బలిపీఠము (ఇత్తడి జల్లెడ, గంగాళము, దాని మోత కఱ్ఱలు)
7. మందిర సేవ కొరకైన ఉపకరణములు (ఆవరణ ద్వారమునకు తెర, దాని తాళ్లు, మేకులు)
8. యాజక సేవార్థమైన వస్త్రములు (యాజకుడైన అహరోనుకు పరిశుద్ధ వస్త్రములు, అతని కుమారులకు వస్త్రములు, ఏఫోదు, 12 రత్నములు, వాటిపైన చెక్కబడిన పంద్రెండు గోత్రముల పేరులు, విచిత్రమైన నడికట్టు, గంటలు, సన్ననార పాగా, మేలిమి బంగారు పరిశుద్ధ కిరీట భూషణము - దాని మీద యెహోవా పరిశుద్ధుడు అని వ్రాయడం.

(నిర్గమ 39:42-43)

## నిబద్ధత

యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు ఆ పని అంతము చేసిరి. మోషే ఆ పని అంతయు చూచినపుడు యెహోవా ఆజ్ఞాపించినట్లు వారు దానిని చేసియుండిరి. ఎంత గొప్ప అద్భుతము, కొంతమంది పనివారితో స్వచ్ఛందమైన అర్పణలతో దేవునికి ఇష్టమైన పనిని ఎంతో ఆశ్చర్యకరమైన రీతిలో ముగించారు. వీరు అసలు సిసలైన నేర్పుగల పనివారు. కేవలము దేవుని జ్ఞానం ఆత్మపూర్ణులు మాత్రమే చేయగలిగే పని దేవుడే జరిగించాడు.

మోషేకు దేవుడు ఎలాంటి కొలతలతో చెప్పాడో అలాగుననే చేసియుండిరి గనుక మోషే వారినందరిని దీవించెను (నిర్గమ 39:43). బెసలేలు, అహోలీయాబుల కార్యదీక్ష, వారి శ్రమ, నిపుణత, నిబద్ధత కలిగిన పని చేసి దేవుని ఆలోచనని భౌతికంగా చూపించగలిగారు.

## నేర్చుకోవలసిన పాఠాలు

ఆనాడు దేవుని మందిర నిర్మాణ బాధ్యత ఇశ్రాయేలియులకు అప్పగించబడినట్లే, ఈనాడు మనకు దేవుని పని విద్యార్థుల జీవితాలను నిర్మించే పని కోసం దేవుడు నిన్ను నన్ను పిలిచి మనలను ఆత్మపూర్ణులుగా చేసాడు (ఎఫెసీ 5:13). నశించి పోతున్న విద్యార్థుల జీవితాలకు యేసుక్రీస్తు సువార్త ప్రకటించడానికి ఆయన బిడ్డలుగా చేయడానికి, ఆయన ప్రేమని చూపించడానికి దేవుడు నీకు నాకు కావలసిన జ్ఞానాన్ని నడిపింపును, సామార్థ్యాన్ని, సృజనాత్మకతను. తప్పకుండా ఇవ్వగలడు.

మందిర నిర్మాణంలో దేవుని సన్నిధి శక్తి, జ్ఞానం వారిని నడిపించినట్లే 21వ శతాబ్ధంలో మారని నీ నా దేవుడు మనల్ని ఉపయోగించుకోవాలని ఆయన ఆశ. మనకున్న సమయాన్ని, తలాంతులు, ధనాన్ని దేవునికి ఇవ్వాలనే మనసు కలిగి ఉండాలి. బెసలేలు, అహోలీయాబుల వలె ఇతరులకు నేర్పే మనసు కలిగియుండాలని మన పరిచర్యలో క్రొత్తగా రక్షించబడిన విద్యార్థులను ప్రభువుతో ఎదిగే లాగా పాటుపడాలి. ఇతరులకు నేర్పించడం ద్వారా మన జ్ఞానం మెరుగౌతుంది. మనలో కొంత మంది విశ్వాసులు ఇతరులకు నేర్పించడానికి ఇష్టపడరు.

మందిర నిర్మాణంలో బెసలేలు అతని పనివారు అందరు ఎంతో కష్టపడ్డారు. మన సేవా జీవితంలో ఆత్మల సంపాదనలో కష్టపడాలి. ముఖ్యంగా వ్యక్తిగతంగా దేవునితో సరైన సహవాసం, ప్రార్థన, వాక్య ధ్యానం కావాలి.

ఎంతో సాంకేతికతను ఉపయోగిస్తున్న ఈ రోజుల్లో దేవుడు మన ముందు ఉంచిన విద్యార్థి పరిచర్యలో మనము చేయవలసింది మనలో వున్న

తలాంతులను దేవుని కోసం వినియోగించాలి. మారుతున్న కాలానికి తగినట్లుగా మన బోధన విధానం మారాలి. మన బోధన ఎంతో సృజనాత్మకంగా, విద్యార్థులకు ఆసక్తికరంగా బోధించడం నేర్చుకోవాలి. స్రీలు ఎంతో నైపుణ్యంతో దేవుని మందిర పనిలో పాల్గొన్నారు. మనం వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభువు పనిలో పాల్గొందాం.


బెసలేలు, అహోలీయాబులకు దేవుడు అప్పగించిన పనిని నమ్మకంగా పూర్తి చేశారు. మన పరిచర్యలో దేవుడు చెప్పిన మాట వింటున్నామా లేదా మన సొంత ప్రణాళికలు, మన ఆలోచనల ప్రకారం చేస్తున్నామా పరిశీలించుకుందాం. మనకు ఉన్న నైపుణ్యాన్ని, తలాంతులను, ప్రతిభను, సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటు విద్యార్థులుగా, గ్రాడ్యుయేట్స్‌గా మన చదువులలో, ఉద్యోగాలలో, దేవుని సేవలో దేవుడు ఆశించే జీవితాన్ని దేవుని ఆశీర్వాదాలు పొందుకోవడానికి దేవుడిచ్చే పని చిన్నదైన, పెద్దదైన చేసి బలవంతుని చేతిలో బాణముల వంటి వారిగా జీవిద్దాం.

మోషే లాంటి విధేయత కలిగిన నాయకునిగా అహోలీయాబు, బెసలేలు లాంటి పనివారిగా నమ్మకమైన మనుష్యులను తయారు చేసే వారిగా దేవుని హృదయ వాంఛను ఎరిగి దేవుని యొక్క విద్యార్థుల పరిచర్య నిర్మాణంలో కార్యోన్ముఖులవుదాం. దేవుడిచ్చే బహుమతిని పొందుదాం. ఈ లోక మెప్పు, ఘనత కోసం కాదు పరలోక దేవుని ఆశీర్వాదాలను విద్యార్థి లోకానికి అందించే ఆర్కిటెక్‌గా మారుదాం.

**రాణి జగదీష్,** గ్రాడ్యుయేట్, మిర్యాలగూడ

* * * * * * * *

## జూలై'22 పజిల్ - గలతీయులకు (1 - 2 అధ్యాయాలు)




**అడ్డం**


2. పౌలు మొదట ఏ దేశమునకు వెళ్లెను?
3. తండ్రి చిత్త ప్రకారం, క్రీస్తు మనలను దేనిలో నుండి విమోచింపవలెనని తన్నుతాను అప్పగించుకొనెను?
7. పౌలు కేఫాను ఎలా ఎదిరించెను?
9. తీతు ఏ దేశస్థుడు?
10. ఎన్ని సంవత్సరముల తర్వాత పౌలు యెరూషలేముకు తిరిగి వెళ్లెను (కుడి నుండి)
12. -------- మీ మధ్యను నిలుచునట్లు మేము వారికి ఒక్క గడియయైనను లోబడుటకు ఒప్పుకొనలేదు
14. దేవుడు -------- చూడడు (కుడి నుండి)
15. పౌలు ప్రకటించిన సువార్త కాక వేరొక సువార్త ప్రకటించువాడు ఏమవును?
16. యాకోబు, కేఫా, యోహానులు ఎవరిని జ్ఞాపకం చేసుకొనవలెనని పౌలును కోరిరి? (కుడి నుండి)
17. ఏ శరీరియు ఏ క్రియల మూలమున నీతిమంతుడని తీర్చబడడు (కుడి నుండి)

**నిలువు**

1. నేను ------- తో కూడా సిలువ వేయబడియున్నాను.
2. యేసు క్రీస్తు వలన, తండ్రియైన దేవుని వలన పౌలు ------- గా నియమింపబడ్డాడు.
4. దేవుడు పౌలును ఎప్పుడు ప్రత్యేకపరచాడు?
5. పౌలు పితరుల ------- విశేషాసక్తి గలవాడై ఉండెను (క్రింద నుండి)
6. గలతీయులు దేని తట్టు తిరిగారు?
8. క్రీస్తునందున్న యూదయ సంఘముల వారికి పౌలుతో ఏమి లేకుండెను?
11. పౌలు దేనిని నిరర్థకము చేయను అని చెప్పుచున్నాడు?
13. పౌలు దేవుని విషయమై ప్రేమించు నిమిత్తం దేని విషయమై చచ్చినవాడైనాడు (క్రింద నుండి)

**సునీత రవిబాబు,** గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

**"తనను పట్టించుకునే వ్యక్తి ఉన్నాడని భారతదేశానికి తెలిసేలా నేను గంగానదిలో నా ఎముకలు వేస్తాను**



# అలెగ్జాండర్ డఫ్

**(1806 - 1878)**

**భారతదేశంలో నూతన విద్యా విధానాలకు నాంది పలికిన మిషనరీ**

అలెగ్జాండర్ డఫ్ చర్చ్ ఆఫ్ స్కాట్లాండ్ నుండి భారతదేశానికి వచ్చిన మొదటి విదేశీ మిషనరీ. భారతదేశంలో నూతన విద్యా విధానాలను ప్రవేశపెట్టిన మిషనరీగా ఆయన చిరస్మరణీయుడు. 1830 జూలై 13న అతను కలకత్తాలో జనరల్ అసెంబ్లీ ఇన్స్టిట్యూషన్‌ను స్థాపించాడు, దీనిని ఇప్పుడు స్కాటిష్ చర్చి కళాశాల అని పిలుస్తారు. కలకత్తా విశ్వవిద్యాలయం స్థాపించడంలో కూడా ప్రధాన పాత్ర పోషించాడు. అతడు 1851 మరియు 1873లో ఫ్రీ చర్చ్ ఆఫ్ స్కాట్లాండ్‌కి రెండుసార్లు మోడరేటర్‌గా కూడా పనిచేశాడు.

### బాల్యం, విద్యాభ్యాసం

అలెగ్జాండర్ డఫ్ స్కాట్లాండ్ లోని ఔచ్నాహైల్ (Auchnahyle) వద్ద, పెర్త్‌షైర్‌లోని మౌలిన్ పారిష్‌లో జన్మించాడు మరియు బాల్నకీలీలో పెరిగాడు. అతని తండ్రి జేమ్స్ డఫ్ ఒక తోటమాలి, రైతు మరియు తల్లి జీన్ రాట్రే. అలెగ్జాండర్‌కు 5 మంది తోబుట్టువులు ఉన్నారు. మార్గరెట్, విలియం, ఫైండ్లే, జాన్ మరియు జీన్. మౌలిన్ మరియు కిర్క్‌మైఖేల్ స్కూల్స్ మరియు పెర్త్ అకాడమీ లో తన ప్రారంభ పాఠశాల విద్యను పొందిన తరువాత, అతను సెయింట్ ఆండ్రూస్ విశ్వవిద్యాలయంలో కళలు మరియు వేదాంతశాస్త్రం అభ్యసించాడు. అతను థామస్ చామర్స్ (Thomas Chalmers) యొక్క బోధన, మిషనరీ పరిచర్యకై ప్రోత్సాహం మరియు వ్యక్తిత్వం ద్వారా బాగా ప్రభావితమయ్యాడు. చామర్స్ మోరల్ ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా ఉండేవారు. డఫ్ 1824లో ఎం.ఏ (ఆనర్స్) పట్టభద్రుడయ్యాడు. తదనంతరం అతను ఏప్రిల్ 1829లో ప్రిస్బిటెరీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్ ద్వారా బోధించడానికి లైసెన్స్ పొందాడు. డఫ్ స్కాట్లాండ్ చర్చి యొక్క మొదటి (అధికారిక)

మిషనరీగా ఆగస్టు 12 న ఎడిన్‌బర్గ్ ప్రెస్బిటెరీచే భారతదేశానికి పంపబడ్డాడు. అతను సెప్టెంబరు 19న ఎడిన్‌బర్గ్ నుండి బయలుదేరి 1829 అక్టోబర్ 14 వరకు ప్రయాణించాడు.

**నూతన విద్యా విధానాలకై కృషి**

సాహసోపేతమైన సముద్రయానంలో రెండుసార్లు ఓడ బద్దలైన తర్వాత, డఫ్ మే 27, 1830న కలకత్తా చేరుకున్నాడు. బెంగాలీ పాఠశాలలను పరిశీలించి విద్యార్థులకు విస్తృతమైన విషయాలలో తగిన విద్య అందడం లేదని మరియు స్థానిక మాండలికాలను ఉపయోగించకుండా తన విద్యార్థులకు ఇంగ్లీషును బోధించాలని గమనించాడు. అతను తన విధానంతో రాబోయే తరాలను ప్రభావితం చేయాలని భావించాడు. భారతదేశంలోని క్రైస్తవ మిషనరీ సంస్థలు పేద మరియు సామాజిక ఆర్థిక నేపథ్యం నుండి వెనుకబడిన వర్గాలను మార్చడంలో మాత్రమే విజయవంతమయ్యాయి. అగ్రవర్ణ హిందూ మరియు ముస్లిం సంఘాలను అంతగా ప్రభావితం చేయలేదు. సాంప్రదాయ సువార్త పద్ధతుల ద్వారా ఈ సంపన్న సంఘాలను ప్రభావితం చేయలేమని డఫ్ తెలివిగా అంచనా వేశాడు. పాశ్చాత్య విద్యను అందించడం ద్వారా సంపన్న తరగతుల ప్రజలను ప్రభావితం చేయవచ్చని, ఆ విధంగా సువార్త పరిచర్యను విస్తరించవచ్చని అతను గుర్తించాడు. హిందువులు మరియు ముస్లింలకు క్రైస్తవ మతాన్ని పరిచయం చేయడానికి పాశ్చాత్య విద్యా విధానాన్ని డఫ్ రూపొందించారు. విద్యా విషయాలలో భారత ప్రభుత్వ విధానాన్ని మార్చడం, క్రైస్తవ చర్చిల ద్వారా విద్యను మిషనరీ ఏజెన్సీగా గుర్తించడం మరియు ఉన్నత కుల హిందువుల మనసులలో క్రైస్తవ ఆలోచనలకు ప్రవేశం కల్పించడం తన ప్రధాన కర్తవ్యంగా భావించాడు. బైబిల్ కోర్సులు మరియు భౌతిక శాస్త్రాలలో కోర్సులను బోధించడం ద్వారా, విద్యార్థులు తార్కికంగా క్రైస్తవ మతం యొక్క సత్యాలను మరియు హిందూమతం యొక్క వైరుధ్యాలను గ్రహించి హృదయపూర్వకంగా దేవుని స్వీకరించాలని డఫ్ ఆశించాడు.

**ఆంగ్లంలో విద్య**

డఫ్ ఒక పాఠశాలను ప్రారంభించాడు, దీనిలో బైబిల్‌తో పాటు మూలాధారాల నుండి విశ్వవిద్యాలయ ప్రమాణాల వరకు అన్ని రకాల లౌకిక విషయాలను బోధించారు. పాశ్చాత్య విజ్ఞానానికి కీలకం అనే కారణంతో ఆంగ్ల భాషను బోధనా మాధ్యమంగా ఉపయోగించారు. అలెగ్జాండర్ డఫ్ ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు, దానిని అతను "అధోముఖ వడపోత సిద్ధాంతం" (download filter theory) అని పిలిచాడు. దీని ద్వారా మధ్య మరియు ఉన్నత సామాజిక తరగతులకు క్రైస్తవ మతం యొక్క జ్ఞానం అందించడం ద్వారా సామాజిక నిచ్చెనను వడపోత చేస్తుందని అతను నమ్మాడు. పాఠశాలల్లో ఆంగ్ల బోధనను ప్రోత్సహించినప్పటికీ, సామాన్య ప్రజలలో క్రైస్తవ మతాన్ని వ్యాప్తి చేయడానికి స్థానిక భాషని ఒక ముఖ్యమైన భాషగా భావించాడు. అయితే అది ప్రగతిశీలమైనది కానందున అది ఆంగ్ల భాష కంటే తక్కువగా ప్రభావితం చేస్తుందని భావించాడు. డఫ్ ఈ ప్రశ్నపై 'ఎ న్యూ ఎరా ఆఫ్ ది ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్ ఇన్ ఇండియా' అనే కరపత్రాన్ని రాశారు. 1835 మార్చి 7న ప్రభుత్వం వారు ఆంగ్ల మాధ్యమంలో బోధనను ఆమోదించారు. దీని ప్రభావంతో ఉన్నత విద్యలో, భారతదేశంలోని బ్రిటీష్ ప్రభుత్వ లక్ష్యం భారతదేశంలోని స్థానికులలో యూరోపియన్ సైన్స్ మరియు సాహిత్యాన్ని ప్రోత్సహించడం మరియు విద్య ప్రయోజనాల కోసం కేటాయించిన నిధులన్నీ ఇంగ్లీషు విద్యపై మాత్రమే ఉపయోగించాలి. అతని అభిప్రాయాలు శ్రీలంకలోని తమిళ ఆధిపత్య జాఫ్నా ద్వీపకల్పంలో పనిచేసిన ఒక మార్గదర్శక విద్యావేత్త, భాషావేత్త మరియు మిషనరీ అయిన పీటర్ పెర్సివాల్‌ను ప్రభావితం చేశాయి.

ఆ కాలంలోని బ్రిటీష్ ఇండియన్ కమ్యూనిటీలో, భారతదేశం యొక్క సాంప్రదాయక అభ్యాసంలో విలువను చూసే మరియు దానిని ప్రోత్సహించాలని కోరుకునే "ఓరియంటలిస్టులు" లేకపోలేదు. వారు పాశ్చాత్య విద్య, సంస్కృతి ప్రోత్సహిస్తూనే మత వ్యాప్తిని కఠినంగా అమలు చేస్తున్న డఫ్ విధానాన్ని వ్యతిరేకించారు. 1839లో భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఆక్లాండ్, వారికి లొంగి, రెండు దృక్కోణాల మధ్య రాజీ అనే విధానాన్ని అనుసరించాడు. ఏది ఏమైనప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వ సంస్థల ద్వారా భారతీయులు తమను తాము అర్థం చేసుకోవడానికి

మరియు ముందుకు సాగడానికి ఇంగ్లీష్ సాధనంగా మారింది. పరిపాలనను పంచుకునే ఈ అవకాశం చివరికి స్వయం పాలనను నిర్మించే పునాదులలో ఒకటిగా నిలిచింది.

### డఫ్ నెలకొల్పిన సంస్థలు

1830లో భారతదేశంలో అడుగుపెట్టిన కొద్దికాలానికే, డఫ్ కలకత్తాలోని జోరాసాంకో పరిసరాల్లోని ఎగువ చిట్‌పూర్ రోడ్‌లో ఉన్న ఒక ఇంట్లో తన సంస్థను ప్రారంభించాడు. సంపన్న హిందువు అయిన ఫెరింఘి కమల్ బోస్ ద్వారా ఈ ఇల్లు అతనికి అందుబాటులోకి వచ్చింది.



పాఠశాల త్వరలో మిషనరీ కళాశాలగా విస్తరించడం ప్రారంభించింది, దీనిని జనరల్ అసెంబ్లీ ఇన్‌స్టిట్యూషన్ అని పిలుస్తారు. కలకత్తా నగరంలో బెంగాలీ సమాజానికి గుండెకాయగా ఉండాలని కోరుకునే మిషన్స్ కమిటీకి ఈ ప్రదేశం వివాదానికి మూలంగా మారింది. 1834లో, డఫ్ ఆరోగ్యం క్షీణించి బ్రిటన్‌కు తిరిగి వచ్చాడు. ఈ ప్రవాస సమయంలో, అతను తన విద్యా ప్రణాళికలకు చర్చి ఆమోదం పొందడంలో విజయం సాధించాడు మరియు విదేశీ మిషన్ల పనిలో చాలా ఆసక్తిని రేకెత్తించాడు. 1837మే 8న ఎక్సెటర్ హాల్‌లో కొన్ని వేల మందిని భారతదేశానికి కొత్త ఉపాధ్యాయులుగా రావాలని పిలుపునిస్తూ అతని పోరాటాలను ప్రసంగంలో వివరించాడు.

1836లో, కలకత్తా సంస్థ గరన్‌హటా పరిసర ప్రాంతంలోని గోరాచంద్ బైసాక్ ఇంటికి మార్చబడింది. 1837 ఫిబ్రవరి 23న, కలకత్తా చీఫ్ మేజిస్ట్రేట్ మాక్‌ఫార్లేన్ మిషన్‌కు చెందిన కొత్త భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ భవనాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన కెప్టెన్ జాన్ థామ్సన్ పర్యవేక్షించారు. భవనం నిర్మాణం 1839లో పూర్తయింది. డఫ్ 1840లో భారతదేశానికి తిరిగి వచ్చాడు, ఆ సమయానికి సంస్థ ఐదు నుండి తొమ్మిదేళ్ల వయస్సు ఉన్న 600 మంది భారతీయ విద్యార్థులకు విస్తరించింది. 1843లో ఏర్పడిన ఒక అంతరాయం కారణంగా డఫ్ తన కళాశాల భవనాలను విడిచిపెట్టాడు మరియు ఒక కొత్త సంస్థను అందించడానికి అలుపెరగని ధైర్యంతో పని చేశాడు, ఇది ఫ్రీ చర్చి సంస్థగా పిలువబడింది. 1857లో, యూనివర్సిటీ ఆఫ్ కలకత్తా స్థాపించబడింది, ఫ్రీ చర్చ్ ఇన్స్టిట్యూషన్ దాని తొలి అనుబంధ సంస్థలలో ఒకటి, మరియు డఫ్ విశ్వవిద్యాలయం యొక్క మొదటి సెనేట్‌లో కూడా పని చేశాడు.

డఫ్ స్థాపించిన ఈ రెండు సంస్థలు, అంటే జనరల్ అసెంబ్లీ ఇన్‌స్టిట్యూషన్ మరియు ఫ్రీ చర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌లు 1908లో విలీనం చేయబడి స్కాటిష్ చర్చ్‌ల కాలేజీగా ఏర్పడ్డాయి. 1929లో చర్చ్ ఆఫ్ స్కాట్లాండ్ యొక్క ఏకీకరణ తరువాత, ఈ సంస్థను స్కాటిష్ చర్చి కళాశాల అని పిలుస్తారు. అతను సర్ జేమ్స్ ఔట్‌రామ్ మరియు సర్ హెన్రీ లారెన్స్‌ల మద్దతును పొందాడు మరియు ఉన్నత కులంలో జన్మించిన అనేక మంది యువకులతో సహా కొత్తగా క్రైస్తవ్యాన్ని స్వీకరించిన వారిని చూసి ప్రోత్సాహాన్ని పొందాడు. 1844లో గవర్నర్ జనరల్ విస్కౌంట్ హార్డింజ్ డఫ్స్ ఇన్‌స్టిట్యూషన్‌లో చదువుకున్న వారందరికీ ప్రభుత్వ నియామకాలను ప్రారంభించాడు. అదే సంవత్సరంలో, డఫ్ 'కలకత్తా రివ్యూ' అనే పత్రికను సహా స్థాపించాడు, దానికి అతను 1845 నుండి 1849 వరకు సంపాదకుడిగా పనిచేశాడు. భారతీయ పాఠశాలల్లో విస్తృతంగా పంపిణీ చేయబడిన రెండు పుస్తకాలు (ఫోక్ టేల్స్ ఆఫ్ బెంగాల్ మరియు బెంగాల్ రైతు జీవితం) రచించిన రెవ. లాల్ బిహారీ డే మరియు కలకత్తా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా మారిన కృష్ణ మోహన్ బెనర్జీ మరియు అనేక ముఖ్యమైన భారతీయ వ్యక్తులు డఫ్ సంస్థల ద్వారా విద్యావంతులయ్యారు.

### తదుపరి సంవత్సరాలలో చేసిన పరిచర్య

1849లో, డఫ్ స్కాట్లాండ్‌కు తిరిగి వచ్చాడు.

అతను 1851లో నథానియల్ ప్యాటర్సన్‌కు బదులుగా ఫ్రీ చర్చ్ ఆఫ్ స్కాట్లాండ్ జనరల్ అసెంబ్లీకి మోడరేటర్‌గా ఎన్నికయ్యాడు. విద్యా విషయాలపై పార్లమెంటులోని వివిధ భారతీయ కమిటీల ముందు ఆయన సాక్ష్యాలు ఇచ్చారు. ఇది ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలల్లో విద్యాపరమైన పురోగతికి అధికారమిచ్చిన గవర్నర్ జనరల్ మార్క్వెస్ ఆఫ్ డల్హౌసీకి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ప్రెసిడెంట్ విస్కౌంట్ హాలిఫాక్స్ ఒక ముఖ్యమైన సందేశం పంపడానికి దారితీసింది; సాంకేతిక మరియు శాస్త్రీయ బోధనను అందించడం; బాలికల కోసం పాఠశాలల స్థాపన గురించిన ఆదేశాలు అందులో ఉన్నాయి. 1854లో, డఫ్ యునైటెడ్ స్టేట్స్‌ను సందర్శించారు, అక్కడ ఇప్పుడు న్యూయార్క్ విశ్వవిద్యాలయం అతనికి L.L.D. డిగ్రీని ఇచ్చింది; అతను అప్పటికే అబెర్డీన్ విశ్వవిద్యాలయం నుండి DD డిగ్రీని పొందారు.

1856లో, డఫ్ భారతదేశానికి తిరిగి వచ్చాడు, అక్కడ మరుసటి సంవత్సరం తిరుగుబాటు జరిగింది; ఈ కాలంలో వ్రాసిన అతని వివరణాత్మక లేఖలు 'ది ఇండియన్ మ్యూటినీ – దాని కారణాలు మరియు ఫలితాలు' (1858) అనే సంపుటిలో సేకరించబడ్డాయి. భారతదేశంలో ఈ పని చేస్తున్న సమయంలో, డఫ్ కలకత్తా విశ్వవిద్యాలయ అభివృద్ధికి కూడా చాలా సమయాన్ని ఇచ్చాడు. పరీక్షా విధానం మరియు భౌతిక శాస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. 1863లో, సర్ చార్లెస్ ట్రెవెల్యన్ అతనికి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ పదవిని ఇచ్చాడు, కానీ ఆరోగ్య కారణాలచే భారతదేశం వదిలి వెళ్ళవలసి వచ్చింది. అతని పనికి స్మారక చిహ్నంగా, కలకత్తా విద్యా భవనాల కేంద్రం వద్ద డఫ్ హాలు నిర్మించబడింది.

1864లో, డఫ్ దక్షిణాఫ్రికాను సందర్శించాడు మరియు అతను తిరిగి వచ్చిన తర్వాత, ఫ్రీ చర్చ్ యొక్క విదేశీ మిషన్ల కమిటీకి కన్వీనర్ అయ్యాడు. 1870లో ఆంగ్లో-ఇండియన్ క్రిస్టియన్ యూనియన్ (భారతదేశంలో చెల్లాచెదురుగా ఉన్న బ్రిటీష్ కమ్యూనిటీలకు పరిచర్య చేయడానికి ప్రొటెస్టంట్ చర్చిల కూటమి) స్థాపనలో కృషి చేశాడు. దానికి అతను మొదటి అధ్యక్షుడయ్యాడు. ఎడిన్‌బర్గ్‌లోని న్యూ కాలేజీలో ఎవాంజెలిస్టిక్ థియాలజీలో మిషనరీ విభాగాన్ని అందించడానికి డబ్బును సేకరించాడు మరియు అతనే మొదటి ప్రొఫెసర్ అయ్యాడు.

అతడు తరువాతి సంవత్సరాలలో ఇతర మిషనరీ పరిచర్యలో భాగంగా న్యాస్సా సరస్సుపై ఫ్రీ చర్చి మిషన్‌కు సహాయం చేశాడు. లెబనాన్‌లోని మిషన్‌ను పరిశీలించడానికి సిరియాకు వెళ్లాడు మరియు నాటల్‌లో గోర్డాన్ మెమోరియల్ మిషన్‌ను స్థాపించడానికి లేడీ అబెర్డీన్ మరియు లార్డ్ పోల్‌వార్త్‌లకు సహాయం చేశాడు. 1873లో, యునైటెడ్ ప్రెస్బిటేరియన్ చర్చ్‌తో ఫ్రీ చర్చ్ విభేదాలను సవరించడానికి డఫ్‌ను నియమించారు. ఈ సంక్షోభం నుండి ఆయన చర్చిని నడిపించారు. అతను ప్రెస్బిటేరియన్ వ్యవస్థను కలిగి ఉన్న సంస్కరించబడిన చర్చిల కూటమిని ఏర్పాటు చేయడంలో కూడా తన సహకారాన్ని అందించాడు.

### ముగింపు

అలెగ్జాండర్ డఫ్ 1878 ఫిబ్రవరి 12న డెవాన్‌లోని సిడ్‌మౌత్‌లో మరణించాడు. ఎడిన్‌బర్గ్‌లోని గ్రాంజ్ స్మశానవాటికలో ఉన్న అతని భార్య ఆన్ స్కాట్ డ్రైస్‌డేల్ సమాధిలో ఖననం చేయబడ్డాడు. అతని వీలునామా ప్రకారం, న్యూ కాలేజీలో (ప్రస్తుతం ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో భాగం) విదేశీ మిషన్స్ నిమిత్తమై లెక్చర్‌షిప్‌ను కొనసాగించడానికి తన వ్యక్తిగత ఆస్తిని కేటాయించాడు. భారతదేశంలోని ఉన్నత వర్గాలకు క్రీస్తు సువార్తను ప్రకటించాలనే ధ్యేయంతో డఫ్ ప్రతిపాదించిన నూతన విద్యా విధానం మరియు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించాలనే సంకల్పం, అనేక సంఘాలతో కలిసి ఆయన చేసిన పరిచర్య, కలకత్తా రివ్యూ పత్రిక ద్వారా చేసిన రచనలు భారత దేశ మిషనరీ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైనవిగా నేటికీ కీర్తించబడతాయి.

మన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూనే సమాజానికి సువార్తను అందించటానికి అవసరమయ్యే నూతన ఆవిష్కరణలను పరిశోధించి వాటిని అమలు పర్చడానికి మన వంతు కృషి చేద్దాం.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్



# వెలికి తీసి... మెరుగులు దిద్ది

చాలా కాలం తర్వాత నా గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టాను. నేను పుట్టిన స్థలం, ఆ గాలి, ఊరు గుర్తొచ్చి చాలా ఆనందమనిపించింది. చిన్నతనంలో ఆడిన ఆటలు, ఆ ఆటలో ఎలాగైనా నేనే గెలవాలన్న తపన గుర్తొచ్చి చిన్నగా నవ్వుకున్నా, స్కూల్లో అయితే 'నన్ను' గుర్తించడంలో తేడా కన్పిస్తే అసలు ఒప్పుకోనేవాన్ని కాదు. నీ అక్షరాలు ముత్యాల్లా ఉన్నాయిరా! అని పంతులుగారు అన్నప్పుడు ఆకాశానికి తాకినట్లు అనుభూతి పొంది ఉక్కిరి బిక్కిరి అయ్యేవాన్ని. ఆర్ట్ క్లాసులో బొమ్మలు వేయడం, రంగులు వేయడం ముందు సరదాగా సాగినా, నా బొమ్మల్లోని అందాన్ని ఆర్ట్ సార్ మెచ్చుకోకుండా ఉండలేకపోయువాడు. నా ఊహల్లోంచి పుట్టిన అందమైన చిత్రాన్ని గీసి వారానికి ఒకటైన సార్‌కు చూపించవాడిని. ఈ విధంగా చేయడం అందరికీ రాదు. ఇది దేవుడిచ్చిన వరం నీకు. ప్రాక్టీసు చేస్తే ఇంకా రాణించగలవు అన్న ఆయున మాటలు ఇంకా ఇప్పటికీ గింగిర్లు కొడుతున్నాయి నా చెవుల్లో.

స్వాతంత్ర దినోత్సవం నాడు కాలేజిలో నేను పాడిన ఓ దేశభక్తి గేయం విని, 'నీవేనా? ఇంత బాగా పాడిందని' స్టూడెంట్‌తో పాటు లెక్చరర్స్, ప్రిన్సిపల్ కూడా అవాక్కయ్యారు. నేను మంచి సింగర్ అని మెచ్చుకొన్నారంతాను. కాస్త గర్వంగా ఫీలయ్యా. తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్నపుడు 'చదువు' అనే అంశముపై నేను రాసిన కవిత క్యాంపస్ అంతా హల్‌చల్ చేసింది. నేను ఓ మంచి కవినని గుర్తింపునిచ్చింది.

చెప్పాలంటే, వెూస్తారుగా ఒక మంచి క్రీడాకారుడినే. ఆడుతున్న ఆటల్లో కాస్త అవగాహన ఉండడంతో దాదాపుగా గెలిచేవాడిని.

ఇలా ఒకొక్కటి చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి. నాలోని టాలెంట్‌ను చూసి ఎవరైనా మెచ్చుకున్నప్పుడు దానితోనే సరిపెట్టుకొన్నాను గానీ, వాటిని ఇంప్రూవ్ చేసుకోవాలన్న ఆలోచన ఎప్పుడూ రాలేదు. నాకంటే చిన్న వయస్సులో ఉన్నవారు వారికున్న స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటూ నైపుణ్యతను సాధిస్తూవుంటే, దేవుడు నా కంటూ ఇచ్చిన స్కిల్స్‌ను మూలన పడేశానే! అని ఎంతో బాధ కలుగుతుంది. నేను పాడే పాటలు వ్యక్తిగతంగా పాడుకోవడానికి, కుటుంబ ప్రార్థనలో పాడుకోవడానికే పనికి వచ్చాయి. కారణం శృతి, లయతో సంగీతానికి అనుగుణంగా పాడడం ఇప్పటికీ రాలేదు.

నేను చేసే బొమ్మలు చిత్తుకాగితాలకు అంకితం అయ్యాయి. కారణం వాటిని పబ్లిసిటీ చేసేంత ప్రావీణ్యం దానిలో లేదు.

నేను రాసిన కథలు, కవితలు అలా పుస్తకాల్లో ఉండిపోయి పాతబడిపోయాయి. సవరింపులకు నోచుకోలేకపోయాయి.

అన్నీ దేవుడిచ్చినా దేనిలోనూ నైపుణ్యం సాధించలేకపోయాను, జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటికైనా మేల్కొని పూడ్చిపెట్టిన తలాంతులను వెలికి తీసి మెరుగు పెట్టాలని దేవుడు చాలాసార్లు గుర్తు చేశాడు. వాటిని వెలికి తీసీ మెరుగులు దిద్ది దేవునికి మహిమకరంగా వాడడమే నా ప్రథమ కర్తవ్యం అంటూ ఓ నిర్ణయాన్ని తీసుకున్న. నా మనసులోని భారం తొలగిపోయి దూదిపింజలా హాయిగా తేలిపోయింది.

చేగూడి శ్యామలా కృపారావ్, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్




# హద్దులు లేని సువార్త


**– డి.అజయ్**

అరవింద్ ఒక యంగ్ గ్రాడ్యుయేట్. అతను ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ గ్రూప్స్‌కి ప్రిపేర్ అవుతున్నాడు. రెండు రోజుల ముందే హైదరాబాద్‌లో గ్రూప్ వన్ ఎగ్జామ్ రాసి వచ్చాడు. వచ్చిన వెంటనే అతని మెంటర్ అయినా సీనియర్ గ్రాడ్యుయేట్ రవి అన్నని కలవడానికి వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. వెళ్ళాక రవి అన్న, మానస అక్క అతన్ని ఎంతో ప్రేమతో, ఆదరణతో ఆహ్వానించారు. కుశల ప్రశ్నలు, కుటుంబం గురించి అడిగాక, అక్క స్నాక్స్ తీసుకువస్తే తింటూ మాట్లాడుకుంటున్నారు. అక్క వాళ్ళ పిల్లల చేత హెూంవర్క్ చేయిస్తూ వంట చేస్తుంది. భోజనం వాళ్ళ ఇంట్లోనే చేయాలని పట్టుబట్టి మరీ ఒప్పించారు.

రవి అన్న మాట్లాడుతూ "ఇంకా అరవింద్... ఎగ్జామ్ ఎలా రాశావు? మరి గ్రూప్ వన్‌లో దేని కోసం ప్రిపేర్ అవుతున్నావ్?''అన్న వెంటనే అరవింద్ "ఇప్పుడు ఆ టెన్షన్ ఏం లేదు అన్న. ప్రిలిమ్స్ క్లియర్ అయితే చాలు. నాకు మాత్రం కస్టమ్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరాలని ఉంది" అన్నాడు. రవి అన్న "మంచిది తమ్ముడు మరి మీ ఇంట్లో ఆర్థిక పరిస్థితి, నీ ఆత్మీయ జీవితం ఎలా ఉంది రోజు క్వయిట్ టైం చేస్తుకొంటున్నావా?" అన్నాక, అరవింద్ "రోజు చేస్తున్నా అన్న. ఇప్పుడు ప్రసంగి గ్రంథం..." అని చెప్తూ ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా "అన్న మొన్న నేను ఎగ్జామ్ రాసి వస్తుండగా ఒక సిచ్యువేషన్ ఎదురైంది. నేను ఎప్పుడూ బయట వేరే ప్రాంతాలకు వెళ్లిన కానీ అక్కడ కనీసం ఒక్కరికైనా సువార్త చెప్పాలని ప్రార్థన చేసుకొని వెళ్తాను. ఎగ్జామ్ రాయడానికి వెళ్లేటప్పుడు కుదరలేదు కానీ వస్తుండగా సువార్త చెప్పాలని గట్టిగా ప్రార్థించాను. కానీ దేవుడు సహాయం చేసే సమయంలో అంతా అయిపోయింది అన్నా" అని అన్నాడు దిగులుగా. "ఏమైంది తమ్ముడు?" అని రవి అన్న అడిగితే అరవింద్ "అప్పుడే నాకు ఎదురుగా ఒక హిజ్రా వచ్చి కూర్చున్నాడు అన్న. చుట్టూ ఉన్న వాళ్ళు మార్వాడి వాళ్ళు. వాళ్ళకు తెలుగు రాదు. ఎదురుగా ఉన్న వ్యక్తి అప్పుడప్పుడు నన్ను పలకరించి మాట్లాడి, నేను బైబిల్ చదివితే దాని గురించి అడిగాడు. కానీ, నేను ఎక్కువగా అతన్ని పట్టించుకోలేదు" అని అన్నాడు. మళ్లీ రవి అన్న "సరే మరి అతను అడిగిన దాని గురించి నువ్వేం చెప్పావు?" అని అన్నాడు. అరవింద్ "నేను సరిగా మాట్లాడలేదు అన్న" అని చెప్పాడు. రవి అన్న "అతడు నిన్ను ఏమైనా డబ్బులు అడిగాడా?" అని అన్నందుకు, అరవింద్ లేదని సమాధానం ఇచ్చాడు. "మరి నిన్ను ఏమైనా అన్నాడా" అని

అడిగితే "లేదు, అతను నా ఎదురుగా కూర్చుని మాట్లాడాడు. నేను సరిగ్గా మాట్లాడలేదు. అతను ఒక గంటన్నర తర్వాత తన స్టేషన్ రాగానే దిగి వెళ్ళిపోయాడు. ఆ తర్వాత నా స్టేషన్ వచ్చేంత వరకు నేను కూర్చొని ఉన్న ప్రాంతానికి ఎవరూ రాలేదు" అని అరవింద్ సమాధానమిచ్చాడు. రవి అన్న "సరే మరి అతను నిన్ను పలకరించినప్పుడు నువ్వు ఎందుకు మాట్లాడలేదు? అతనికి సువార్త చెప్పడానికి ఎందుకు ప్రయత్నించలేదు?" అన్నాక "అన్న వాళ్ళు సాధారణంగా ఉంటే చెప్పేవాడిని కానీ వారి దేవుని సృష్టికి విరుద్ధంగా ఉంటారు కదా" అని అరవింద్ అన్నాడు. "సాధారణంగా అంటే ఎలా? వాళ్ళు ఇప్పుడున్న స్థితి తప్పా?" అని రవి అన్న అడుగగా అరవింద్ కాదని వారిస్తూ "వాళ్లు దేవుని సృష్టికి విరుద్ధంగా ఉంటారు. అది తప్పు" అని వ్యాఖ్యానించాడు. రవి అన్న ఇంకా మాట్లాడుతూ "మరి తప్పు అని నీకు తెలిసినప్పుడు నువ్వెందుకు చెప్పలేకపోయావ్? ఆ వ్యక్తి బైబిల్ గురించి అడిగినప్పుడు కూడా నువ్వు ఎందుకు చెప్పలేదు? తనంత తానే అడిగినప్పుడు నువ్వు బైబిల్ గురించి చెప్తూ దేవుని గురించి వివరించే ప్రయత్నం చేస్తే బాగుండేది కదా?" అన్నాడు. అరవింద్ నవ్వుతూ "అలాంటి వారు సువార్త ఎందుకు వింటారు అన్న?" అన్నాడు. సరే! మరి అతన్ని దేవుడే నీ దగ్గరికి పంపాడు అని నువ్వు ఎందుకు నమ్మడం లేదు?" అని రవి అన్న తిరిగి ప్రశ్నించాడు. ఒక్కసారిగా అరవింద్ ఆశ్చర్యపోయాడు. "అదేంటి అన్న దేవుడు అలాంటి వాళ్ళని ఎలా పంపిస్తాడు? అసలు వాళ్లను ఎందుకు మన దగ్గరకి పంపిస్తాడు అన్న?" అన్నాడు. రవి అన్న "సరేమరి. అతను వచ్చి ఒక గంటన్నర సేపు నీ దగ్గర కూర్చుని మాట్లాడి వెళ్ళాక, మళ్ళీ ఎవరు నీ దగ్గరకు రాలేదు. మరి దేవుడు కేవలం అతన్ని మాత్రమే నీ దగ్గరకు పంపాడని ఎందుకు అనుకోకూడదు? మళ్ళీ అతను దేవుని గురించి మీ దగ్గర అడిగాడు అంటే నీ నుండి ఎటువంటి ప్రతిస్పందన లేని కారణం చేత ఆ దేవుడే ఆ వ్యక్తి చేత నిన్ను యేసు క్రీస్తు ప్రభువు గురించి అడిగేలా చేశాడని నువ్వు ఎందుకు అనుకోవడం లేదు" అన్నాడు. ఈ మాటలను విన్న వెంటనే అరవింద్‌కి ఏ సమాధానం చెప్పాలో తెలియక, తెలియని సందిగ్ధంలో మౌనం వహించాడు. అతనికి కూడా ఆ మాటలు నిజమని నమ్మాలనిపిస్తుంది.

రవి అన్న మళ్లీ కొనసాగిస్తూ "తమ్ముడు వాళ్ళు ఎన్నుకున్న మార్గం వేరైనా వాళ్ళు కూడా మనలాంటి మనుష్యులే. దేవుడు అలాంటి వారి కోసం ఆయన సేవలో కొంత సమయాన్ని కేటాయిస్తే, వారి ద్వారా ఆయన కార్యాలు జరిగిస్తే అలాంటి వారికి సువార్త చెప్పే విషయంలో మనం ఎందుకు వెనక్కి తగ్గాలి?" అని ప్రశ్నించాడు. అరవింద్ తను విన్నది నిజమో కాదో అనే సందేహంలో "అదేంటి అన్న దేవుడు ఇలాంటి వారి కొరకు సేవ చేసాడా? సువార్త చెప్పాడా ఎక్కడ? ఎలా?" అని ఆశ్చర్యంతో అడిగాడు. రవి అన్న కొనసాగిస్తూ "వారికోసం ప్రత్యేకంగా పరిచర్య చేయలేదు కానీ ఆయన చేసిన పరిచర్యలో కొంత సమయం వారి కేటాయించారు నువ్వు ఒక్కసారి యోహాను 4:1-42 సందర్భాన్ని చూస్తే అక్కడ ఒక సమరయ స్త్రీ అనగా ఒక వేశ్యకి సువార్త చెప్పాడు. ఆ సమయంలో ఆయన అక్కడికి వచ్చిన వ్యక్తికి ఎలాగైనా సువార్త అందించాలని ఆలోచించాడు కానీ వాళ్ళు ఎవరు? వారికి సువార్త పొందే అర్హత ఉందా లేదా? అని ఆలోచించలేదు.



అలానే దానియేలు, అతని స్నేహితులు కూడా నపుంసకులుగా ఉండగానే, ఆయన ఘనత కోసం, ఆయన సేవ, మహిమ, సాక్ష్యం కోసం వాడు కున్నాడు. నువ్వు అన్నట్లు వారు దేవుని సృష్టికి విరుద్ధంగా ఉన్నారు కానీ, వారి తప్పు వారికి తెలపని యెడల మనం దేవునికి లెక్క అప్ప చెప్పవలసి ఉంది" అన్నాడు. అరవింద్ "కానీ అన్న వారు, వారి జీవన విధానం వేరు కదా? వాళ్ళు మనల్ని చూసే విధానం కానీ, వారి ప్రవర్తన కానీ ఏమీ బాగుండదు. ఒకవేళ మీరన్నట్లు వారికి సువార్త చెప్పినా కానీ, వాళ్ళు మారతారా?'' అని ప్రశ్నించాడు. రవి అన్న మళ్ళీ "తమ్ముడు వారు మాత్రమే కాదు ఈ ప్రపంచంలో చాలామంది వివిధ జీవన విధానాలతో ఉంటారు. అందులో వీరు ఒకరు. కానీ వీరు అందరిలా కాదు కదా. అలానే నిన్ను కలిసిన వ్యక్తి కూడా బయట సమాజంలో ఉన్న వ్యక్తి లాగా ప్రవర్తించలేదు. అలానే మనం అనుకునే విధంగా కూడా ప్రవర్తించలేదు. దేవుడు అలాంటి వ్యభిచార, వేశ్య వృత్తిలో వారిని కూడా క్షమిస్తాడు. యోహాను 8:1-11 భాగంలో చూసి నట్లయితే పాపంలో పట్టుబడ్డ ఒక స్త్రీని మరణం నుండి తప్పించి, ఆమెను క్షమించి, మళ్ళీ పాపం చేయకుండా ఉండమని చెప్పి పంపించాడు. అలాగే మనలో కూడా ఎదుటివారి తప్పును క్షమించే గుణం ఉన్నప్పుడు వారిపై ఉన్న అభిప్రాయం మారుతుంది. వారిని మనం మార్చగలం" అన్నాడు. అరవింద్ "నిజంగా అలాంటివారు మారతారా అన్న? కాస్త ఆశ్చర్యం, అనుమానం కుతూహలంతో" అడిగాడు. రవి అన్న "అవును కచ్చితంగా మారతారు. నీవు వినే ఉంటావు. కేరళలో సేవ చేస్తున్న వారిలో ఒక హిజ్రా కూడా ఉన్నారు. ఆ సహోదరి పేరు అంజలి. ఆవిడే మన భారతదేశంలో మొదటి హిజ్రా సేవకురాలు. అలానే వారి దృష్టిలో వారిని లోకం, సమాజం వెలివేసినట్లు చూస్తోంది. కాబట్టి, వారిని వారిలా గుర్తించే వారిని మాత్రమే వాళ్ళు నమ్ముతారు. అలాంటి వారికి సువార్త ఎలా చెప్పాలి అని మనం ఆలోచించాల్సిన అవసరం లేదు. యేసు క్రీస్తు ప్రభువు సమరయ స్త్రీ దగ్గర ఉన్నప్పుడు అక్కడ ఉన్న పరిస్థితిని బట్టి సువార్త చెప్పాడు. నీటిని ఆధారంగా చేసుకొని జీవజలాన్ని బట్టి ఆమెకు సువార్త చెప్పాడు. అలాగే, మనం కూడా అక్కడ దేవుని కోసం నిలబడగలిగితే, దేవుడు ఆ కార్యాన్ని మనలోనూ, వారిలో జరిగిస్తాడు. నీవు మరొక విషయం అడిగావు. అలాంటి వారు మారతారా అని? వారు మారడం, మారకపోవడం ఇది మన పని కాదు. పరిశుద్ధాత్మ దేవుని పని. మనం సువార్త చెప్పే పని పూర్తి చేస్తే, వారిలో రక్షణ కార్యం జరిగేలా పరిశుద్ధాత్మ దేవుడు నెరవేరుస్తాడు."

అప్పుడే మానస అక్క వారందరికీ భోజనం తెచ్చింది. అందరూ భోజనం చేస్తూ మాట్లాడు కుంటున్నారు.

మానస అక్క "తమ్ముడు ఒక విషయం. యేసు ప్రభు దగ్గరికి ఎవరు సువార్త చెప్పమని రాలేదు. ఆయనే ప్రజల వద్దకు వెళ్లి చెప్పాడు. అలాగే ఈ ప్రపంచంలో ఎవరు కూడా మాకు సువార్త చెప్పండి అని మన దగ్గరికే కాదు ఎవరి దగ్గరికి వెళ్ళరు. మనమే వాళ్లందర్నీ వెతుక్కుంటూ వాళ్ళ దగ్గరికి వెళ్ళాలి. మనం మన జీవితాల్లో హద్దులు గీసుకున్నట్లు సువార్త పని విషయంలో వాళ్ళు, వీళ్లు అని హద్దులు గీయకూడదు తమ్ముడు. హద్దులు మన విషయంలో ఉంటే తప్పు కాదు. కానీ, దేవుని విషయంలో మనం హద్దులు నిర్ణయించకూడదు తమ్ముడు" అని చెప్పింది.

రవి అన్న మాట్లాడుతూ "అలా హద్దులు గీయలేదు కాబట్టే 'ఎమి కార్మైకెల్' వేశ్యలు, దేవదాసీల జీవితాన్ని మార్చడానికి పరిచర్య చేయ గలిగింది. వేశ్యావృత్తి అధికంగా ఉన్న కలకత్తా ప్రాంతాల్లో 'మదర్ థెరిసా' ఉండి, అక్కడి వారిచేత వెలివేయబడ్డ కొంత మంది పిల్లల కోసం ఉచితంగా పాఠశాలలు కట్టించి సేవా చేయగలిగింది. అలానే మనం ఈ విద్యార్థి పరిచర్యలో మాత్రమే కాదు సువార్త చెప్పే పనిలో కూడా భేదాలు, హద్దులు విడిచిపెడితేనే పరిచర్య చేయగలం. దేవుని కోసం నిలబడగలం" అని ముగించాడు.

ఇదంతా విన్నాక అరవింద్ వాళ్లకు వీడ్కోలు చెబుతూ హద్దులు లేని సువార్తను ప్రకటించాలనే మంచి నిర్ణయంతో తన ఇంటికి పయనమయ్యాడు.

**డి.అజయ్,** గ్రాడ్యుయేట్, మంచిర్యాల

# ప్రార్థనాంశాలు

## జూలై 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ : హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** బ్రదర్ గోపాల్ కుటుంబానికి దేవుడు బాబును అనుగ్రహించినందుకు, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ ఫిజికల్‌గా ఆరంభమైనందుకు స్తుతించండి.

బ్రదర్ కరుణాకర్‌కు మోకాలినొప్పి నుండి పూర్తి స్వస్థత, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** బ్రదర్ నాగు ఉద్యోగంలో మంచి పొజిషన్‌కు మారినందుకు, సిస్టర్ కవితకు వచ్చిన క్రొత్త ఉద్యోగాన్ని బట్టి, సిస్టర్ రోజారాణి మరియు బ్రదర్ వసంత్ కుటుంబానికి దేవుడు పాపను అనుగ్రహించినందుకు, పరిచర్యలో దేవుని నడిపింపు, సహాయం, బిబియస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, మైక్రోపేయర్ సెల్స్, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యలో చొరవ, బ్రదర్స్ సుదర్శన్, కాశీలు తమ పిహెచ్‌డి పూర్తి చేయగులుగుటకు, యల్‌టి క్యాంప్ కొరకు, బ్రదర్ ప్రవీణ్ ఉద్యోగం మరియు అతని తండ్రి ఆరోగ్యం త్వరగా కోలుకునేటట్లు, మధు చదువు, కెరీర్ మరియు కుటుంబం కొరకు, కాశీ సోదరి వివాహం, బ్రదర్ రాజ్‌కుమార్ ఉద్యోగంలో మార్పు, సిస్టర్ షోభాకు షుగర్, బిపి కంట్రోల్‌లో ఉండునట్లు ప్రార్థించండి.

**కొంపల్లి:** యల్‌టికు హాజరైన ముగ్గురు విద్యార్థులను బట్టి స్తుతించండి.

క్రమంగా బిబియస్‌లు జరుగునట్లు, ఫిజికల్‌గా బిబియస్ ఆరంభించడానికి దేవుని సహాయం, విద్యార్థులు పరిచర్యకు ఇచ్చునట్లు, వార్షిక ప్రణాళిక, విద్యార్థులు నిస్సీ, స్టీఫెన్, ఎఫ్రాయింల పరీక్ష ఫలితాలు, నిస్సీ నీట్‌కు, స్టీఫెన్ జేఇఇకు, ఎంసెట్‌కు సిద్ధపాటులలో దేవుని సహాయం, ఇయు, ఇజియఫ్ కమిటీలు అర్థవంతంగా పనిచేయునట్లు, జస్టిన్ రాయ్ పరీక్షలు, ఆత్మీయ జీవితం, సతీష్ కుటుంబ రక్షణ మరియు ఆర్థిక అవసరాల కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు, విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసినందుకు స్తుతించండి.

పిక్నిక్, వేలడిక్టరీ, జూలైలో జరగనున్న ఇసి కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** గ్రాడ్యుయేట్స్ పిక్నిక్ జూన్ 2న జరిగినందుకు, సిస్టర్ శశికళకు చెన్నై నుండి హైదరబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయినందుకు స్తుతించండి.

పరిచర్యలో దేవుని సహాయం, నడిపింపు, విద్యార్థులకు సువార్త ప్రకటించుటకు, ఇబియస్, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల ఫాలోఅప్, నూతన ఇబియస్ ఆరంభం, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ప్రొటెక్షన్ మరియు మంచి ఆరోగ్యం, ఇజియఫ్ కమిటీ మంచిగా పనిచేయునట్లు ప్రార్థించండి.

**శంకర్‌పల్లి:** యస్‌యస్‌సి పరీక్షలు మంచిగా రాసిన ప్రిస్కిల్లను బట్టి స్తుతించండి.

బ్రదర్ మల్లేష్ ఇంటి నిర్మాణం, అన్ని అవసరాలు సమకూరునట్లు, రోసి, హదస్సాల ఆరోగ్యం మరియు చదువు, ప్రిస్కిల్ల రిజల్ట్స్ కొరకు, బ్రదర్ యేసుదాస్ డిస్క్ సమస్య నుండి స్వస్థత, జాబ్ రెగ్యులర్ అగునట్లు, సిస్టర్ సుజాత ఆరోగ్యం, భూ వివాదం పరిష్కారమగునట్లు ప్రార్థించండి.

**సన్‌సిటీ జోన్:** విద్యార్థి నదియాకు 6 వారాల రేడియేషన్ పూర్తయినందుకు, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా కొనసాగుతున్నందుకు స్తుతించండి.

నదియా సంపూర్ణంగా కోలుకునేటట్లు, సిస్టర్స్ ఆషా, శారదల ఆరోగ్యం, సుఖ ప్రసవం, విద్యార్థుల కమిటీ, వేలడిక్టరీ, బ్రదర్ సుబ్బారావు పి.హెచ్‌డి వర్క్ కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** స్టేట్ లెవల్ స్టూడెంట్స్ కాన్ఫరెన్స్‌కి హాజరైన ఐదుగురు విద్యార్థులను బట్టి దేవుని స్తుతించండి.

డిగ్రీ పరీక్షలు రాయనున్న స్టూడెంట్స్, ఔట్ గోయింగ్ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్ రాసిన టెట్ పరీక్ష పలితాలు, యంపిసిలు రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**నాచారం:** అందరి పట్ల దేవుని నమ్మకత్వాన్ని బట్టి, ఇజియఫ్ ఫిజికల్‌గా, క్రమంగా గ్యాదర్ అవుతున్నందుకు స్తుతించండి.

నూతన కాంటాక్ట్స్, లేడీ సింగిల్ గ్రాడ్యుయేట్స్ పరిచర్య కొరకు ప్రార్థించండి.

**రామాంతపూర్:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, పరీక్షలు వ్రాసిన విద్యార్థులు, వేలడిక్టరీ ప్రోగ్రాంను బట్టి స్తుతించండి.

సెమిస్టర్ పరీక్షలు, రాజు ఈసెట్ పరీక్ష, బ్రదర్ నాగరాజు కుటుంబం తార్నాకకు షిఫ్టింగ్, చైతన్య ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**దిల్‌సుఖ్‌నగర్:** యల్‌టి క్యాంప్‌కు హాజరైన విద్యార్థులు, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్‌కు మంచి ఆరోగ్యం అనుగ్రహించినందుకు స్తుతించండి.

రెగ్యులర్‌గా ఇజియఫ్, బైబిల్‌స్టడీస్ జరుగునట్లు, పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు, ఔట్‌గోయింగ్ విద్యార్థులు శ్రీకాంత్, నవీన్, వంశీల భవిష్యత్తు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** రెగ్యులర్‌గా ఇబియస్, ప్రేయర్ సెల్స్, ఇజియఫ్, నూతన సంవత్సర పరిచర్యను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ, జరగనున్న పరిచర్య, యంపిసిలు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి:** యల్‌టికి హాజరైన వారిని బట్టి, రెగ్యులర్‌గా ఇజియఫ్, బిబియస్ బైబిల్ స్టడీస్ జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థుల ఇబియస్ తిరిగి ఆరంభమైనందుకు, విద్యార్థులు పరిచర్య దర్శనం కలిగియుండునట్లు, అనారోగ్యంతో బాధపడుతున్న సంతోష్ కొరకు, హెచ్‌బి కాలనీ, నెరెడ్‌మెట్‌లలో నూతన కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**ఎల్‌బి నగర్:** యస్‌సి హాస్టల్‌లో, కామినేని హాస్టల్‌లో నూతన కాంటాక్ట్సను బట్టి, 10వ తరగతి పరీక్షలు మంచిగా రాసినందుకు స్తుతించండి.

యస్‌సి హాస్టల్, కామినేనిలో బైబిల్ స్టడీస్ ఆరంభం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** జరిగిన వేలడిక్టరీని బట్టి, నూతన కమిటీని బట్టి స్తుతించండి.

నూతన కమిటీ మంచిగా పనిచేయునట్లు, విద్యార్థుల బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** అందరికి దేవుని కాపుదల, బ్రదర్ డేవిడ్ రవి సోదరి వివాహం బట్టి స్తుతించండి

బ్రదర్ రాజు ఉద్యోగం, ఆరోగ్యం, తలిదండ్రుల ఆరోగ్యం, కనిష్ట సోదరి వివాహం, సిస్టర్ సుష్మ ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఎదుగుదల, క్రమమైన ప్రార్థన సమయం, క్వయిట్ టైం, పరిచర్యలో ప్రభావవంతంగా పాల్గొనునట్లు, జాన్ శామ్యూల్ దూరంగా ఉన్న కళాశాలకు వెళ్ళి వచ్చుటలో దేవుని కాపుదల, గగన్ ఆరోగ్యం, చదువు, పవన్ పరీక్షలు, ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యలో సమర్థవంతంగా పాల్గొనునట్లు, ఆర్థిక సమస్యలు, బ్రదర్ శ్రీనివాస్ ఉద్యోగం, ఆరోగ్యం మరియు తల్లిదండ్రుల ఆరోగ్యం,

కనిష్ఠ సోదరీ వివాహం, బ్రదర్ వెంకట్ పిల్లల రక్షణ కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
ఆదిలాబాద్ –సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**చెన్నూర్:** మంచిగా జరిగిన 10వ తరగతి పరీక్షలను బట్టి, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వెంకటేశ్, సునీల్‌లు బ్యూటీ ఇన్ వెయిటింగ్ ప్రోగ్రాంకు హాజరైనందుకు స్తుతించండి.

రాకేష్, ఆదిత్య, ప్రవల్లిక, స్వప్న, కనకలక్ష్మి, రేణుకల 10వ పరీక్షా ఫలితాల కొరకు, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న మహేష్, వెంకటేష్, సునీల్, విజయ్, వెంకన్న, జాన్ వెస్లీ, వసంతల కొరకు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** యల్‌టికి హాజరైన ఇద్దరు విద్యార్థులను బట్టి, క్రమంగా జరుగుతున్న ఇబియస్, బిబియస్‌లను నిమిత్తం స్తుతించండి.

నూతన కమిటీ ఏర్పాటు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల కొరకు, హుస్నాబాద్‌లో మరింత మంది విద్యార్థులను రీచ్ అగునట్లు ప్రార్థించండి.

**గోదావరిఖని:** విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసినందుకు, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, బ్రదర్ బాలయోగికి ఉద్యోగంలో ప్రమోషన్, ఢిల్లీకి ట్రాన్స్‌ఫర్ అయినందుకు స్తుతించండి.

యస్‌సి, బిసి హాస్టల్స్‌లో బిబియస్ ఆరంభం, స్పీకర్, వెన్యూ కొరకు, ఎటువంటి అభ్యంతరాలు, అవాంతరాలు లేకుండునట్లు ప్రార్థించండి.

**కరీంనగర్:** మంచిగా జరిగిన యల్‌టిని బట్టి, దేవుడు మంచి ఆరోగ్యం ఇచ్చినందుకు స్తుతించండి.

ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి కొరకు, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ పాల్గొనునట్లు ప్రార్థించండి.

**కాటారం:** ఇంతవరకు దేవుని కాపుదల, ప్రతిరోజు ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కొత్త విద్యా సంవత్సరం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సహానా ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
స్టాఫ్ :
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**పాల్వంచ:** ఇద్దరు విద్యార్థులు, ఒక విద్యార్థినీ యల్‌టి క్యాంప్‌కు హాజరైనందుకు స్తుతించండి.

నూతన ఇయు కమిటీ, బ్రదర్ సైమన్ గారి కూతురి ఆరోగ్యం మరియు ప్రిపరేషన్, అబిగయేల్ నిస్సీ నీట్‌కు సిద్ధపాటు, 9వ తరగతి చదువుతున్న ఆరోన్ బెజలేల్ కొరకు, బ్రదర్ సైమన్ కుటుంబం ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, కెఎస్‌ఎంలో పరిచర్య, హాస్టల్స్‌లో బైబిల్ స్టడీ ఆరంభం, చర్చిలో యూత్ బైబిల్ స్టడీ ఆరంభం, ఇయు నూతన కమిటీ కొరకు ప్రార్థించండి.

**మధిర:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, నూతన గ్రాడ్యుయేట్ కుటుంబం రాక కొరకు, పోలీస్ శాఖలో ఉద్యోగం కొరకు సిద్ధపడుతున్న చందు, ప్రేమ్‌ల కొరకు, చరణ్ కొరకు, పాలిటెక్నిక్ పరీక్షా ఫలితాల కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష

**జహీరాబాద్:** గత సం॥ దేవుని నడిపింపు మరియు కాపుదల, నూతన ఇజియఫ్ కమిటీ, అందరి ఆత్మీయ ఎదుగుదల, నూతనంగా చేర్చబడిన బ్రదర్ సుదర్శన్ కుటుంబం, ఫెలోషివ్ రిట్రీట్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

నూతన కమిటీ మంచిగా పనిచేయునట్లు, బ్రదర్ సదానందం జాబ్ ట్రాన్స్‌ఫర్, ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ సునీల్ ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, వచ్చే సం॥ పరిచర్య, యస్‌సి హాస్టల్‌లో కాంటాక్ట్స్, సిస్టర్ ఆషా సుఖప్రసవం, టెట్ రిజల్ట్స్ కొరకు ప్రార్థించండి.

**పటాన్‌చెరువు:** నూతన కమిటీ మరియు ఇనాగురల్ మంచిగా జరిగినందుకు, అనిల్ మరియు క్రిస్టోఫర్ వివాహాలను బట్టి స్తుతించండి.

బిబియస్ కొరకు, ఆర్‌సి పురంలో ఇబియస్, నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీల కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
కోదాడ – సహో.సి. హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**చండూర్:** విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ అందరి ఆరోగ్యంను బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య, బిబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**నకిరేకల్:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, గ్రాడ్యుయేట్స్ అందరికి మంచి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

స్థానిక విద్యార్థుల కొరకు, విద్యార్థినీ విద్యార్థులకు ఇబియస్ ఆరంభం, కమిటీ మెంబర్స్ మంచిగా పరిచర్య చేయునట్లు ప్రార్థించండి.

**కోదాడ:** యల్‌టి జరిగినందుకు, హాజరైన విద్యార్థులను బట్టి, బ్రదర్ పాల్ హైడ్ యంఎస్ కంప్లీట్ చేసి క్షేమంగా ఇండియాకు వచ్చినందుకు, 10వ తరగతి ఎగ్జామ్స్ రాసిన విద్యార్థులను బట్టి, నూతన ఇయు మరియు ఇజియఫ్ కమిటీల కొరకు, బ్రదర్ ఆడం కుమార్ కుటుంబం 25 సం॥ల వివాహ జీవితాన్ని బట్టి స్తుతించండి.

సిస్టర్ రాధారాణి చిట్టిబాబు కాలు ఫ్రాక్చర్ నుండి త్వరగా కోలుకునేటట్లు, బ్రదర్ రమేష్‌బాబు వివాహం, యల్‌టికి హాజరైన విద్యార్థులు, 10, ఇంటర్ పరీక్షా ఫలితాల కొరకు, ఉద్యోగాల కొరకు సిద్ధపడుతున్న బ్రదర్ సంజీవరావు, సిస్టర్స్ త్రివేణి, హేమలత, అరుణల కొరకు, 2022–23 అకడమిక్ ఇయర్ కొరకు, స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్ కుటుంబం, గ్రాడ్యుయేట్స్ పిల్లల రక్షణ, చదువుల, బ్రదర్ ప్రవీణ్ భవిష్యత్తు, వివాహం కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** అందరికి దేవుని నడిపింపు, కాపుదలను బట్టి స్తుతించండి.

భువనగిరి, ఆలేర్‌లో బైబిల్ స్టడీస్ ఆరంభం, క్రమంగా, అర్థవంతంగా ఇబియస్, బిబియస్, యంపిసిలు జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, ఔట్‌గోయింగ్ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేసుకొనునట్లు, గ్రాడ్యుయేట్స్ ఆర్థిక అవసరాలు, పిల్లల చదువు, ఆత్మీయ ఎదుగుదల, కృప, గ్రేస్‌ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** యల్‌టి క్యాంప్ చక్కగా జరిగినందుకు, క్యాంప్, ఆత్మీయ అవసరాలు తీర్చబడినందుకు, క్యాంపుకు హాజరైన గ్రాడ్యుయేట్స్ మరియు విద్యార్థులు స్రవంతి, బ్యూలా సాగరిక, దివ్య, లతశ్రీ, పవిత్ర, సన్నీ, సంపత్, సాయి తేజలను బట్టి, గ్రాడ్యుయేట్స్ మరియు విద్యార్థుల కుటుంబాలకు కాపుదల, స్టూడెంట్స్ పరీక్షలు బాగా రాసిన బట్టి స్తుతించండి.


యల్‌టికి హాజరైన విద్యార్థులు నాయకులుగా దేవుని గైడెన్స్‌లో నడుచుకొనులాగా, బాయ్స్ మినిస్ట్రీ విస్తరించేలా, ఇబియస్, బిబియస్, ఇజియఫ్ బైబిల్ స్టడీస్, ప్రేయర్ వాక్స్, యంపిసిలు, కంబైన్డ్ గ్యాదరింగ్స్ జరుగులాగునా, వచ్చే విద్యా సంవత్సరం కమిటీ, ఇయర్ ప్లాన్, గాస్పల్ ఇవినింగ్స్, పరిచర్యలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించండి.



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

ఆగష్టు నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు జూలై **10**వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

# సాక్ష్యం



## నా గురించి...

నా పేరు కళ్యాణి. నేను యం.ఫార్మసీ చదివాను. మాది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఒక చిన్న పల్లెటూరు. నాకు ఇద్దరు చెల్లెలు, ఒక తమ్ముడు. నేను ఒక హైందవ కుటుంబం నుండి వచ్చాను. నేను 5వ తరగతి చదువు కొరకు హాస్టల్‌లో జాయిన్ అయ్యేవరకు యేసుక్రీస్తు అనే దేవుడు ఉన్నాడని గాని, క్రిస్మస్ అనే పండుగ ఉందని గాని నాకు తెలియదు. క్రైస్తవ్యానికి సంబంధించిన విషయాలను మా కుటుంబంలో అసలు చర్చించరు మరియు క్రైస్తవ్యాన్ని వ్యతిరేకించేవారు.

## రక్షణ

నా చదువంతా హాస్టల్‌లోనే కొనసాగడంతో నా పరిచయస్తులు,స్నేహితులందరు క్రైస్తవులే. ఆలా వారి ద్వారా యేసుక్రీస్తు కూడా ఒక దేవుడు అనుకున్నానే తప్ప, సత్యం తెలీదు. నేను ఒంగోలులో బి.ఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్నప్పుడు ఇయు అక్కవాళ్ళు నన్ను ఈసికి తీసుకెళ్లారు. మొదటిరోజు డివోషన్స్‌లో అక్క యాకోబు కుమార్తె 'దీనా' గురించి చెప్తూ 'సెక్యూరిటీ ఇన్ అన్‌సెక్యూర్డ్ వర్ల్డ్' గురించి మాట్లాడారు. ఆ రోజు నేను యేసుక్రీస్తును, నేను పూజిస్తున్న దేవుళ్ళు అనేబడేవారికి మధ్య తేడాను తెలుసుకున్నాను. యేసుక్రీస్తు నా జీవితానికి రక్షణ ఇవ్వడానికి ఈ లోకానికి వచ్చి తన ప్రాణాన్ని పెట్టేంతగా నన్ను ప్రేమించాడని అర్థమై నా పాపాలను దేవుని దగ్గర ఒప్పుకొని యేసుక్రీస్తుని రక్షకుడిగా, దేవునిగా ఆగష్టు 8, 2013న అంగీకరించాను.

నేను మారుమనస్సు పొందిన తరువాత ఒంగోలు ఇయులో గ్రాడ్యుయేట్స్, సీనియర్ స్టూడెంట్స్ ద్వారా దేవుని ప్రేమను, వ్యక్తిగత శ్రద్ధ, అమూల్యమైన సహవాసాన్ని అనుభవించాను. ముఖ్యంగా క్వయిట్ టైం, యంపిసి (1:3), బైబిల్ స్టడీస్‌లు నేను దేవునియందు నిలచియుండడానికి దోహదపడ్డాయి. ముఖ్యంగా నా మౌనధ్యాన సమయాన్ని ఎప్పుడు నిర్లక్ష్యం చేయలేదు. నేను ఆత్మీయంగా ఎదగడానికి క్వయిట్ టైం చాలా సహాయపడింది. రక్షించబడిన తర్వాత వచ్చే శోధనలను, శ్రమలను ఎదుర్కొనుటకు రెండంతలుగా సహాయపడింది. డిటికి హాజరైనప్పుడు మా ఇంటిలో నేను రక్షింపబడిన విషయం తెలిసింది. మా నాన్న గారు చాలా వ్యతిరేకించి, నేను కావాలా? నీ దేవుడు కావాలా? నీవే నిర్ణయించుకోమని మా నాన్న అన్నారు. ఆ రోజు "సమస్తము ఆయన చేతి పని" అని దేవుడు వాక్యం ద్వారా మాట్లాడి నాకు ధైర్యాన్ని ఇచ్చాడు. అప్పుడు మా నాన్నతో 'మీరంటే నాకు ఇష్టం, కానీ నాకు దేవుడే కావాలి' అని చెప్పినప్పుడు 'ఇప్పటి నుండి నీకు నాకు ఎలాంటి సంబంధంలేదు, ఇంటికి రావద్దని' చెప్పాడు. ఆ సమయంలో అంతా శూన్యంగా అనిపించినప్పటికీ దేవుని ఉద్దేశాలు నా పట్ల చాలా ఉన్నతంగా ఉన్నాయని అర్థమైంది.

## యుఇయస్ఐ పరిచర్యతో నా అనుభవం

మా బాబాయ్ ( మా నాన్న తమ్ముడు ) రక్షింపబడి ఇయులో గ్రాడ్యుయేట్‌గా కొనసాగుతున్నాడు. దేవుడు ఆయన ద్వారా నా చదువును కొనసాగించడానికి సహాయపడ్డాడు. బైబిల్ స్టడీస్‌కు, క్యాంపులకు, హాజరవ్వడం ద్వారా ఆత్మీయంగా ఎదగడానికి దేవుడు కృప చూపించారు. 2013లో మొదటి సారిగా ఒంగోలు హాస్టల్‌లో ఇయు బైబిల్ స్టడీ

ప్రారంభించడానికి ఆయన నాకు సహాయం చేసాడు. ఆ బైబిల్ స్టడీస్‌కు హాజరైన వారిలో కొంతమంది క్యాంపులకు హాజరయ్యి రక్షించబడిన తరువాత కమిటీ మెంబర్స్‌గా పనిచేసారు. ఇప్పటికీ ఆ హాస్టల్‌లో పరిచర్య కొనసాగుతుంది. అందును బట్టి దేవునికి స్తుతులు చెల్లిస్తున్నాను. దేవుని చిత్త ప్రకారం నా యం.ఫార్మసీ చదవడానికి గుంటూరు వచ్చాను. అక్కడ కూడా దేవుడు చక్కని ఇయు, సంఘ సహవాసాన్ని ఇచ్చాడు. గుంటూరు ఇయులో వివిధ బాధ్యతలతో పరిచర్య చేయడానికి దేవుడు సహాయం చేసాడు. నా విశ్వాసాన్ని బట్టి నా ఇంట్లో నన్ను వ్యతిరేకించినా గ్రాడ్యుయేట్స్ నన్ను తమ సొంత చెల్లిలా చూసుకున్నారు. వారిని బట్టి నేను ఎప్పుడు దేవుని స్తుతిస్తూనే ఉంటాను.

నా యం.ఫార్మసీ అయిపోయిన తరువాత ఉద్యోగం లేదా పిహెచ్‌డి చేయాలని కూడా ప్రయత్నించాను కాని దేవుడు నా క్వయిట్ టైంలో "నరుల ఆలోచనలు వ్యర్థములని యెహోవాకు తెలిసియున్నది" అని కీర్తన 94:11 ద్వారా మాట్లాడాడు. అప్పుడు నా ప్రయత్నాలు ఆపేసి 'నా ఆలోచనలు కాదు, నా పట్ల మీ ఆలోచనలు తెలియచేయండి ప్రభువా' అని ప్రార్థించాను. ఆ రోజు నుండి దేవుడు నాతో "పూర్తికాల సేవ" గురించి మాట్లాడం ప్రారంభించాడు. "యెహోవా మీద పాడుడి, ఆయన నామమును స్తుతించుడి, అనుదినము ఆయన రక్షణ సువార్తను ప్రకటించుడి" (కీర్తన 96:2) మరియు హోషేయ 10:12, కీర్తన 105:1-2, ఎఫెసీ 4:3 ద్వారా దేవుడు మాట్లాడాడు. నాకున్న పరిస్థితులను బట్టి నేను దేవుని మాటని అంగీకరించే స్థితిలో లేను. ఎందుకంటే అప్పటికి కూడా నా కుటుంబంతో నా విశ్వాసాన్ని బట్టి వారు నాతో మాట్లాడట్లేదు. కానీ నాకున్న ప్రతి సమస్యని, భయాన్ని, నా కుటుంబ పరిస్థితిని దేవుని దగ్గర పెట్టినప్పుడు నా ప్రతి ప్రశ్నకు దేవుడు సమాధానమిచ్చి, నేనున్నాను నీవు ముందుకు వెళ్ళు అన్నాడు. 2018 జూన్ నుండి 2021 అక్టోబర్ వరకు యుఇయస్ఐ-ఏపీలో స్టాఫ్‌గా, కృష్ణా-గుంటూరు రీజినల్ స్టాఫ్‌గా మరియు తిరుపతి స్టాఫ్‌గా విద్యార్థుల మధ్య సేవ చేయడానికి దేవుడు సహాయం చేసాడు.

### వివాహం

నా వివాహం కొరకు చాలా ఎక్కువగా ప్రార్థన చేసేదాన్ని. ఎందుకంటే, మానవ జీవితంలో ప్రాముఖ్యమైనవి రెండు. ఒకటి రక్షణ, రెండు వివాహం. ఈ రెండిటిలో దేవుని మాటకు విధేయత చూపకపోతే మన జీవితం నరకప్రాయమని నా అభిప్రాయం. అందుకే, దేవుని చిత్తంలో ఉన్న వ్యక్తి మాత్రమే నా జీవిత భాగస్వామిగా రావాలని, నా భాగస్వామి ఇలా ఉండాలి, అలా ఉండాలనే రిజర్వేషన్లు లేకుండా ఆయన చిత్త ప్రకారమే జరగాలని ప్రార్థించాను. దేవుడు తన ప్రణాళికలో యుఇయస్ఐ-ఏపీ మరియు యుఇయస్ఐ-టియస్ లోని పెద్దల ద్వారా దేవుడు ఒక ప్రపోజల్ తీసుకువచ్చాడు. కొన్ని రోజులు ప్రార్థించినప్పుడు ఇరు వైపుల దేవుని చిత్తాన్ని కనుక్కోవడం జరిగింది. అలా యుఇయస్ఐ-టియస్‌లో స్టాఫ్‌గా పనిచేస్తున్న బ్రదర్ సుధాకర్‌తో అక్టోబర్ 30, 2021న దేవుని చిత్త ప్రకారం వివాహం జరిగింది. దేవుడు నేను అడిగిన దానికంటే ఎక్కువగా అనుగ్రహించాడు. మంచి భర్తను, మంచి కుటుంబాన్ని ఇచ్చిన దేవుని స్తుతిస్తున్నాను.

### కుటుంబంగా పరిచర్య

మా వివాహ విషయంలో యుఇయస్ఐ గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్, స్టాఫ్ అందరు ఎంతో సహకరించారు. ఇంత గొప్ప యుఇయస్ఐ ఫ్యామిలీలో దేవుడు మమ్మల్ని ఉంచినదానిని బట్టి దేవునికి కృతజ్ఞతలు. ఈ రోజు మా కుటుంబాన్ని బట్టి నా తల్లితండ్రులు ఎంతో సంతోషంగా ఉన్నారు. నేను రక్షించబడినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నాను, అలాంటి సమయంలో భయపడక ముందుకు సాగడానికి నాకు సహాయం చేసిన 3 ఆయుధాలు: 1. ప్రార్థన 2. వాక్యం (క్వయిట్ టైం, పిబియస్, క్రైస్తవ సాహిత్యం) 3.సహవాసం (బైబిల్ స్టడీస్, యంపిసిలు). ఈ మూడింటికి మనమెంత ప్రాముఖ్యతనిస్తామో అంత ఎక్కువగా దేవుని చిత్తంలో మన జీవితాలను కట్టుకోగలం. ప్రస్తుతం మేము నల్గొండ బేస్‌గా పరిచర్య చేస్తున్నాం. మా కోసం, మా పరిచర్య, కుటుంబం కోసం ప్రార్థించండి. ఈ సాక్ష్యాన్ని బట్టి దేవునికే మహిమ కలుగును గాక!

కళ్యాణి సుధాకర్ , స్టాఫ్, నల్గొండ



# Skill Up-Gradation

**- Venkata Krishna**


New Skills bring changes into new fields. Skill up-gradation is the process of acting on the value of a career in a different dimension by upgrading skills to meet the organization's goal. Many of us working in the IT sector, Banking sector, or any organization have been facing a crisis called skill-shortage. Undoubtedly, it is a crisis for most of the UPSC, TSPSC, APPSC and other competitive exam aspirants. Almost all the organizations, including PSUs, changed their hiring process; the examination pattern has been changed to attract and recruit talent in this present trend. Hence, each of us needs to upgrade our skills in our respective fields.

Skill up-gradation is an "ability to expertise in an updated field." Great dreams are killed without skill. It is essential to notice that praying and fasting on a particular thing without prioritizing skill acquisition is like pouring water in a leaking bucket. As children of God, we must put effort into expertise in our area of specialization. Being skillful does not mean we are gifted. Skill can be developed through training and equipped with the sufficient tools to learn and by applying them correctly with the following three vital points.

## Tools for Skill Up-Gradation

### Recognize

Recognize where we are in this competitive field? Use the gifts and abilities the Lord has given us properly




and wisely because God's gifts will be recognized and honoured both inside and outside of the church. Every generous act of giving with every perfect gift is from above God and is the source of any ability we possess.

### Identify

Identify the fundamental truths regarding abilities and God-given gifts to us, find out the skills and tools

required in our respective domain, and try to acquire them to meet upcoming demands or face the competition.

## Build up Skill

Develop an aptitude for particular skills and abilities and an inclination toward particular interests. Building up skills is a process of acquiring knowledge and utilizing skills; operating these two parallelly in our respective domains will lead us to be skillful.

## Path Way of Skill Making

Many of us say that, to get success or to stand as a Christian in this broken world, we need to have desire and determination. Yes, we need both of them, but we need more than that. I know that for people who have desire and determination and have not succeeded in life, it is more important that we need tools and skills to succeed in this competitive field.

Dear friends, by giving wrong fertilizers, and insufficient water, it will not be a big crop for the former despite his hard work and sincerity. We can't brush our teeth with a comb. Yes, we can try, but we won't be successful. The right tools and skills must be necessary to withstand our respective domains.

King Solomon tells us that if the axe is dull and the edge unsharpened, more strength is needed; that means if there is wood and you have got a dull axe, it takes more effort and strength to get the job done. If our axe is sharp, it's not that hard as SKILL WILL BRING SUCCESS.

My dear friends in Christ, desire is not enough, a determination is not enough, dedication is not enough, prayer is not enough, and working hard is not enough. All of these are important, but they are not enough. Yes, we must attain the right skill with God's help and upgrade the skill. Ephesians 5:5-16 says, "Be careful how you act; these are difficult days. Don't be fools; be wise; make the most of every opportunity you have for doing good."

## Try to focus on these

1. How do we make the most of every opportunity in our life? Stop accusing and excusing. Be executive in nature through our skills and start making positive choices in our life to glorify God's name.
2. Surrender our dream and goal to God and empower ourself by practicing a skill under challenging times. God takes your dream in different phases. A dream is worthless unless we wake up and start working on it, i.e., making a decision.
3. Delay is a time between dream and fulfilment of skill. When we submit it to God's hand and practice, He will be ready to launch the dream to a reality, which is the process of up-gradation of skill since God wants us to be skillful and procure success over trials and difficulties.
4. Set up FAITH goals to obtain skill is evidence of faith.



Setting up FAITH goals is the prime thing to reevaluate and upgrade our skill in our respective field or domain.

## Utilization of Skill

1. In Exodus 36:1-3, we can learn about Bezalel and Oholiab. Moses directed these skilled men to construct the tabernacle because the Lord had gifted them with the WISDOM and ABILITY to perform tasks involved in building the sanctuary. Note that anyone can contribute to completing the project, but only skilled individuals were appointed, which means they were in touch with the skill God gifted them with.
2. Status of "Master Craftsperson" could have been a source of pride for some of them, but God avoided this by putting the entire project done by non-professionals (become professionals by utilizing and practicing skill, which God gifted).
3. In Exodus 31:1-11 and 35:30-35, if we study it carefully, "Bezalel was filled with the Spirit of God". He was empowered with the master at every craft in the construction of the sanctuary. God gave him a natural talent. He developed and expertized in it. He utilized his skill in such a way, empowered by the Holy Spirit.
4. Acts 18:3 says, "And because he was of the same craft, he abodes with them, and wrought: for by their occupation, they were tentmakers". "Our great apostle gave us an example of exercising the skill. Paul had a craft – a trade or profession requiring special skill and knowledge – utilization of skill. He got a job in another city.

Our forefathers David, Daniel, Joseph, Noah and Paul utilized their skills to glorify God's name. Even our Lord Jesus Christ practiced and used his skill in carpentry.

## Conclusion

1. Wisdom is putting knowledge into action. You could be the sincere person in this world, but if you don't have the right life skills, you are not succeeding in life, this is even applicable for our spiritual growth.
2. The good news is that skills can be learned and practised to attain excellence in our respective domains.
3. Nobody mastered all the skills. Everybody is unique in their respective skill, identity, and practice and are empowered in their respective field of domain.
4. Some of the skills are very simple. Please don't neglect them because they are simple. Many times, small things make a big impact.
5. Practicing these truths is very important to our growth and development. Let us do our part. God will do His part. May God give His wisdom and strength to attain and utilization of skill in every area of our lives.

---

**Venkata Krishna,** Koti Zone

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24). ధనం మనిషి హృదయమును, మనసును, ప్రాణమును నియంత్రిస్తుంది (21-24 వచనములు). మన హృదయం పరలోక రాజ్య ప్రాధాన్యతలను ప్రక్కన పెట్టి ఈ లోక సంపద కొరకు వెంపర్లాడుతూ ఉంటే మనం నష్టపోతాం, మేలైనది పొందలేం. దేవుడు మన జీవితంలో ఆశించినది పొందలేం. మనం ఈ లోక ధనమును సామాన్య జీవితమును జీవించడానికి వాడుతూ అలాగే ప్రభువు రాజ్య విస్తరణ నిమిత్తం ఉపయోగించాలి కానీ మన రాజ్య విస్తరణకు కాదు. చాలా మంది విశ్వాసులు మేము బాగానే ఉన్నాం అనుకొంటూ ధనానికి దాసులుగా ఉంటున్నారు. నిన్ను ఎవరు నియంత్రిస్తున్నారు? దేవుడా? ధనమా? నీవు ఎవరికి దాసుడవు?

ధనం నిన్ను ప్రభువుగా చేయొచ్చు కానీ ధనంతో ప్రభువుగా ఉండటం కంటే దేవుని దగ్గర దాసునిగా ఉన్నత శిఖరం చేరుకోవచ్చు. ధనం, సంతృప్తిని ఇవ్వని ఆస్తులలో ఒకటి. ధనం కొన్ని అక్కరలను తీరుస్తుంది అనడంలో సందేహం లేదు. అలానే కొన్ని విచారాలను కూడా వెంట తీసుకొస్తుంది. ధనమును సరిగా వాడకపోతే బాధ. ధనమును కోల్పోయినప్పుడు వేదన. ధనమును పారవేసుకొన్నప్పుడు కలవరం. "ప్రపంచంలో 60% కొట్లాటలు, కోర్టు కేసులు, కలహాలు ధనం వలన వస్తాయి" అని బిషప్ జే సి రైల్ అన్నాడు.

దినదినం క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుకొంటూ ఆయనకు దాసులుగా ఉంటూ ధనమునకు మంచి గృహనిర్వాహకులంగా ఉండడానికి ప్రభువు సహాయాన్ని ఆశ్రయిద్దాం. దేవుడు మనలను మెండుగా దీవించును గాక!

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్‌లో బ్యాలెన్స్ **'జీరో'** చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరత ఉంది?
**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బ్యాలెన్స్‌ను **'జీరో'** చేసి, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం లేక జూన్ మాసంలో ఉన్న కొరత నిమిత్తం పంపగలరు.

### స్తుతించండి

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి
2. స్టేట్ స్టూడెంట్ కాన్ఫరెన్స్ చక్కగా జరిగిన దానిని బట్టి
3. జూన్ మాసంలో చెల్లించిన ఫేజ్-1 స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను బట్టి

### ప్రార్థించండి

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. స్టడీ సెంటర్‌కు అవసరమైన 'మల్టీ పంక్షన్' ప్రింటర్ నిమిత్తం కావలసిన రూ. 2 లక్షల కొరకు
3. గత రెండు మాసాల కొరత మొత్తం రూ. 1,21,765 తీర్చబడులాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| | | | |
|---|---|---|---|
| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
| Jun-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 6,26,023.00 | Field Staff Salary | 3,31,839.50 |
| Staff Support | 84,300.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,37,851.00 |
| Contributions towards Deficit | 75,000.00 | Office Staff Salaries | 80,633.50 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 52,424.00 |
| **Current Deficit** | **1,21,765.74** | Staff Health Insurance Phase - I | 51,269.00 |
| | | Missionary Upholders Trust | 3,100.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Gratuity Fund | 16,600.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Subsidy to SSC Conf. | 30,000.00 |
| | | Subsidy to Staff Training | 30,000.00 |
| | | Administrative Expenses | 44,570.90 |
| | | Previous Deficit | 74,800.84 |
| Total | 9,07,088.74 | Total | 9,07,088.74 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 1,95,870.00 | UESI | 1,95,870.00 |

# Gifts and Talents

God fashioned all your parts
before you were even born.
He wants you as you are;
for His purpose you were formed.

He made you in His likeness,
unlike the beasts and creatures.
He's given you gifts and talents;
you are special in your features.

So discover all your talents;
work hard, try lots of things.
Watch for what you're good at;
these are the gifts God brings.

It may be violin, guitar,
singing or in art,
writing stories, maths,
history, good at facts;
determined, a leader, kind,
thinker, user of your mind,
organiser, helper,
encourager of others.
Or is it sport, a ball or bat,
God has made you strong and good at?
Whatever kind of hat,
develop fully that.

But He gave you gifts to honour Him,
not puff you up or think you're smart.
Nor should you covet someone else's gifts
and hide your own: this hurts your heart.

To do your best is how He wants you.
This is the way to be fulfilled.
Do not complain you would be different;
this robs of joy and twists your skills.

God made you very special.
Thank Him for how you are.
Ask Him to use you to bless others
and you will shine just like a star.

- Desley Finedon

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)